కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
ఆదివారం 07, జూన్ 2026
16 పేజీలు

సిరిసిల్ల సింగారంలో మరో మణిహారం

కలెక్టరేట్ జంక్షన్‌లో 'జోట' వైభవం!

నేతన్న ఆత్మగౌరవ ప్రతీక.. 'జోట' త్రీడీ చిత్రాలతో నేత కార్మికుల జీవన చిత్రణ..

త్వరలోనే ప్రారంభం


2వ పేజీలో...

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

మగ్గం గిరగిరలు, రంగుల దారాల సందడి, కష్టానికి కళను జోడించి ప్రపంచానికి వస్త్రాలను అందించే చేతులు... వెరసి సిరిసిల్ల.. తెలంగాణ చేనేత, జౌళి రంగానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన సిరిసిల్ల పట్టణ ఖ్యాతిని ప్రపంచానికి చాటేలా ఇప్పుడు మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. నేతన్నల ఆత్మగౌరవానికి, వారి అకుంఠిత కష్టానికి సజీవ సాక్ష్యంగా స్థానిక కలెక్టరేట్ జంక్షన్‌లో భారీ ఖిజోటఖి (నాడె) విగ్రహాన్ని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారు.

ఇది కేవలం ఒక సాధారణ ట్రాఫిక్ జంక్షన్‌గా మాత్రమే కాకుండా, సిరిసిల్ల నేత కార్మికుల జీవన స్రవంతికి దర్పణం పట్టే ఒక సాంస్కృతిక కేంద్రంగా రూపుదిద్దుకుంది. అతి త్వరలోనే ఈ ప్రతిష్టాత్మక జంక్షన్‌ను ప్రజలకు అంకితం చేసేందుకు అధికారులు ముమ్మర సన్నాహాలు చేస్తున్నారు. సాధారణంగా నగరాల్లోని జంక్షన్లు కేవలం వాహనాల







26.51లక్షల టన్నులకే బొగ్గు నిల్వలు

దశాబ్ద కాలంలో కనిష్ఠ స్థాయికి స్టాక్

సైట్ విజిట్ సర్టిఫికెట్‌తో పనుల నాణ్యతకు భరోసా

మెడికల్ బోర్డు అక్రమాలపై ఏసీబీ దర్యాప్తు కొనసాగుతోంది

సింగరేణి యాజమాన్యం వివరణ

గోదావరిఖని ,ప్రభాతవార్త: సింగరేణి కాలరీస్‌లో ప్రస్తుతం 26.51 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు మాత్రమే ఉన్నాయని, గత పదేళ్లలో ఇదే అత్యల్ప నిల్వల స్థాయిగా నమోదైందని సంస్థ యాజమాన్యం వెల్లడించింది. బొగ్గు నిల్వల అంశం, ఓవర్‌బర్డెన్ తొలగింపు టెండర్లలో సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధన, మెడికల్ బోర్డుల వ్యవహారాలపై వస్తున్న విమర్శలకు సమాధానంగా శనివారం వివరణ విడుదల చేసింది.గతంలో సగటున 50 లక్షల టన్నుల నిల్వలుసింగరేణిలోని 39 గనులు, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లలో ఉత్పత్తి, రవాణా నిరంతరం కొనసాగుతుండటంతో కొంత మేర బొగ్గు నిల్వలు ఉండటం సహజమని యాజమాన్యం పేర్కొంది.







ప్రాజెక్టుల నిర్మాణంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

తుమ్మడి హెట్టీ ప్రాజెక్టు వెంటనే నిర్మించాలి

హామీలు నెరవేర్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లు అడగవద్దు

బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త ప్రాజెక్టుల నిర్మాణంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని





సిరిసిల్ల సింగారంలో మరో మణిహారం

రాకపోకల నియంత్రణకు, రంగురంగుల లైట్లకే పరిమితమవుతాయి. కానీ, సిరిసిల్ల కలెక్టరేట్ జంక్షన్ మాత్రం ఇక్కడి నేల సంస్కృతిని, చేనేత వారసత్వాన్ని ప్రతిబింబించేలా తయారైంది. మగ్గంలో ఖిజోటఖి కదిలితేనే నేతన్న బతుకు చక్రం ముందుకు సాగుతుంది. అలాంటి జోటను భారీ విగ్రహ రూపంలో నడిబొడ్డున ప్రతిష్టించడం తమ వృత్తికి, శ్రమకు దక్కిన గౌరవంగా స్థానిక నేత కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ జీవితాల్లో భాగమైన సాధనానికి ఇంతటి ప్రాధాన్యతనిచ్చి, ల్యాండ్‌మార్క్‌గా మార్చడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది.

కళారూపంగా మారిన చెమట చుక్కలు.. ఆకట్టుకుంటున్న 3దీ చిత్రాలు

ఈ జంక్షన్ చుట్టూ ఏర్పాటు చేసిన త్రీడీ చిత్రాలు ఇక్కడికి వచ్చే ప్రజలను ఎంతగానో కట్టిపడేస్తున్నాయి. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం కోసం వెళ్లే భక్తులను ఈ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి. ఇవి కేవలం అలంకరణ కోసం వేసిన రంగులు కావు.. ఉదయం నుంచి రాత్రి వరకు కార్మికులు పడే కష్టం, దారంతో జీవితాన్ని నేసే విధానాన్ని కళ్లకు కట్టేలా చిత్రించారు. వస్త్ర పరిశ్రమకు మూలస్తంభాలైన కింది ప్రక్రియలను అద్భుతమైన త్రీడీ రూపంలో ఇక్కడ ఆవిష్కరించారు:

నూలు తయారీ: దూది నుంచి నూలు తీసే సాంప్రదాయ పద్ధతులు.

రంగుల అద్దకం: తెల్లటి నూలుకు రంగులద్ది ఆకర్షణీయంగా మార్చే ప్రక్రియ.

మగ్గం పనితనం: మగ్గంపై వస్త్రాలను నైపుణ్యంతో నేసే విధానం.

కండెలు చుట్టడం: రాట్నాలు, కండెలు చుట్టే యంత్రాల శ్రమతో కూడిన పనితీరు.

అగ్గిపెట్టెలో పట్టే చీరను, దబ్బనంలో దూరే నూలు పోగును నేసి ప్రపంచాన్ని అబ్బురపరిచిన సిరిసిల్ల కళాకారుల ఘన చరిత్రను ఈ దృశ్యాలు మరొక్కసారి ప్రతి ఒక్కరికీ గుర్తుచేస్తున్నాయి.

రమారుతున్న కాలంలో కొత్త తరం పిల్లలకు చేనేత గొప్పదనాన్ని, వృత్తిలోని కష్టాన్ని ప్రత్యక్షంగా చూసే అవకాశాలు తగ్గుతున్నాయి. ఈ తరుణంలో ఈ ఖిజోటఖి విగ్రహం ఒక సజీవ చరిత్ర పాఠంలా నిలవనుంది. రేపటి తరం దీని గురించి ప్రశ్నిస్తే "ఇది మన తాత ముత్తాతల శ్రమ.. మన నేతన్న గౌరవం" అని గర్వంగా చెప్పుకునేలా ఈ నిర్మాణం రూపుదిద్దుకుంది.

స్థానిక సంస్కృతిని ప్రతిబింబించే ఈ ప్రదేశం కేవలం ఒక సెల్ఫీ స్పాట్‌గానే కాకుండా, సిరిసిల్ల పర్యాటక రంగానికి మరింత శోభను తీసుకువచ్చే ప్రధాన ల్యాండ్‌మార్క్‌గా మారనుంది. మగ్గం చప్పుడు వినిపించే నేలపై ఆవిష్కృతమవుతున్న ఈ ఖిజోటఖి జంక్షన్, సిరిసిల్ల ఆత్మకు నిలువెత్తు ప్రతిరూపంగా నిలుస్తుందని స్థానికులు కొనియాడుతున్నారు.

26.51లక్షల టన్నులకే బొగ్గు నిల్వలు

మొదటి పేజీ తరువాయి..

ఈ నెల 4 నాటికి 26.51 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు మాత్రమే ఉన్నాయని, ఇది 2014-2024 మధ్య నమోదైన సగటు 50 లక్షల టన్నుల నిల్వలతో పోలిస్తే గణనీయంగా తక్కువని తెలిపింది. 201516లో 70 లక్షల టన్నులు, 201617లో 74 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు నమోదయ్యాయని గుర్తు చేసింది. ఉత్పత్తి ఎక్కువగా ఉండే నవంబర్ నుంచి మే వరకు నిల్వలు పెరగడం, అనంతరం అవసరాల మేరకు వాటిని విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయడం సాధారణ ప్రక్రియ అని వివరించింది. వర్షాకాల అవసరాలకు నిల్వలు తప్పనిసరివర్షాకాలంలో బొగ్గు రవాణా అంతరాయాలు తలెత్తే అవకాశం ఉండటంతో థర్మల్ విద్యుత్ కేంద్రాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కనీసం 15 రోజుల అవసరాలకు సరిపడా బొగ్గు నిల్వలను సిద్ధంగా ఉంచడం జరుగుతుందని తెలిపింది. దేశంలోని అన్ని బొగ్గు సంస్థల్లో ఇదే విధానం అమలులో ఉందని స్పష్టం చేసింది. పనులపై పూర్తి అవగాహనకే సైట్ విజిట్‌ఓవర్‌బర్డెన్ తొలగింపు పనులు బొగ్గు ఉత్పత్తికి కీలకమని, టెండర్లలో పాల్గొనే కాంట్రాక్టర్లు స్థానిక పరిస్థితులు, భౌగోళిక స్వరూపం, మౌలిక సదుపాయాలు, భద్రతా అంశాలపై పూర్తి అవగాహనతో బిడ్లు దాఖలు చేయాలనే ఉద్దేశంతోనే సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధన ప్రవేశపెట్టామని యాజమాన్యం తెలిపింది. గతంలో కొన్ని ప్రాజెక్టుల్లో స్థానిక పరిస్థితులను సరిగా అంచనా వేయకపోవడంతో కాంట్రాక్టర్లు పనులను మధ్యలో నిలిపివేసిన ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొంది. దీంతో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలకు ఆటంకం ఏర్పడటంతో ఈ విధానాన్ని అమలు చేయాల్సి వచ్చిందని వివరించింది. మే-2025 నుంచే అమలుసైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధనను మే 2025 నుంచి అమలు చేస్తున్నామని, ఇది కేవలం సింగరేణిలోనే కాకుండా పలు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో కూడా అమలులో ఉందని తెలిపింది. గుజరాత్‌లోని జీఎండీసీ, జీఐపీసీఎల్, ఎన్‌ఎండీసీతో పాటు పలు ఈపీసీ, సౌర విద్యుత్ ప్రాజెక్టుల్లో కూడా ఇదే విధానం కొనసాగుతోందని వెల్లడించింది. ఈ నిబంధన అమలులోకి వచ్చిన తర్వాత మంజూరైన టెండర్లు ఎలాంటి అంతరాయాలు లేకుండా కొనసాగుతున్నాయని, ఓవర్‌బర్డెన్ తొలగింపు పనులు సజావుగా సాగుతున్నాయని పేర్కొంది. మెడికల్ బోర్డు వ్యవహారంలో ఏసీబీ దర్యాప్తుడిపెండెంట్, కారుణ్య నియామకాల కోసం నిర్వహించే మెడికల్ బోర్డుల విషయంలో అక్రమాల ఆరోపణలు రావడంతో యాజమాన్యమే రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి ఫిర్యాదు చేసిందని వెల్లడించింది. దర్యాప్తులో ఇప్పటికే ఇద్దరు ఉద్యోగులు అరెస్ట్ అయ్యారని, వారిపై శాఖాపరమైన చర్యలు కూడా తీసుకున్నట్లు తెలిపింది. ఈ వ్యవహారంపై ఏసీబీ విచారణ కొనసాగుతుండగా, మరోవైపు సింగరేణి విజిలెన్స్ విభాగం కూడా శాఖాపరమైన విచారణ నిర్వహిస్తున్నట్లు యాజమాన్యం పేర్కొంది. అక్రమాలకు తావులేకుండా చర్యలుమెడికల్ బోర్డు వ్యవస్థను మరింత పారదర్శకంగా, నిష్పక్ష పాతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని,

ఉద్యోగాల పేరుతో అమాయక కార్మికులను మోసం చేసే దళారులపై కఠిన చర్యలు కొనసాగుతాయని సింగరేణి యాజమాన్యం స్పష్టం చేసింది.

ప్రాజెక్టుల నిర్మాణంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

మొదటి పేజీ తరువాయి..

మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బి ఆర్ ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ,మాజీ మంత్రి జీవన్ రెడ్డి శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ .కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు,రాష్ట్ర ప్రాజెక్టుల నిర్వహణలో వైఫల్యంపై ఆయన విమర్శల వర్షం కురిపించారు.కాళేశ్వరం వంటి అంతర్జాతీయ గుర్తింపు పొందిన ప్రాజెక్టు పిల్లర్ల మరమ్మతుల విషయంలో ప్రస్తుత ప్రభుత్వం చేతులెత్తేసి, అసమర్థతను ప్రదర్శిస్తోందని ఆయన ఆరోపించారు.ప్రాణహితతుమ్మడిహెట్టి ప్రాజెక్టును పూర్తి చేయకుండా,నదీ జలాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురాని పక్షంలో, రేవంత్ రెడ్డికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనితీరును తప్పుబట్టిన జీవన్‌రెడ్డి, మహారాష్ట్ర ముఖ్య మంత్రిని కలవడానికి అపాయింట్‌మెంట్ పొందలేక మధ్యవర్తులను ఆశ్రయించడం రాష్ట్ర గౌరవాన్ని దిగజార్చడమేనని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని విస్మరించి,ప్రస్తుత ప్రభుత్వం కేవలం ఆరోపణలకే పరిమితమైందని,రేవంత్ రెడ్డి తన స్వార్థ ప్రయోజనాల కోసమే పని చేస్తున్నారని మండిపడ్డారు.తెలంగాణ భవిష్యత్తు కేసీఆర్ నాయకత్వంతోనే ముడిపడి ఉందని,నేడు ప్రజలు కేసీఆర్ పాలనలోని ఆవశ్యకతను గుర్తించుకుంటున్నారని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితి ప్రకృతి ప్రసాదించినది కాదని,అది ప్రభుత్వ వైఫల్యాల వల్ల ఏర్పడిన కృత్రిమ కరువు అని ఆయన వ్యాఖ్యానించారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వెంటనే మూడు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి పదవికి భద్రత లేని దుస్థితి నెలకొందని,ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే పరిష్కార మార్గాలు చూపని ఈ ప్రభుత్వం,ఏపీకి వంతపాడేలా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు.ఈ సమావేశంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఆయిల్ల వెంకటేశ్వరరావు నాయకులు , హరిచరణ్ రావు , ప్రవీణ్, రాజేందర్ దుర్గయ్య, గాజుల రాజేందర్ పూప్పల అశోక్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి

దుగ్గొండి, జూన్ 6, ప్రభాతవార్త

రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ వ్యవసాయం సాగు చేయాలని జిల్లా కలెక్టర్ సత్యశారద దేవి అన్నారు. మండల కేంద్రం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకం వల్ల క్యాన్సర్ ముప్పును కొనితెచ్చుకోవద్దన్నారు. రైతులు అంతర పంటలపై దృష్టి పెట్టాలన్నారు. సమాజంలో ఆడపిల్లలను చిన్నచూపు చూడకుండా బాగా చదివించాలన్నారు. రాభోయే వర్షాకాలంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించాలన్నారు. డ్రైనేజీ పరిశుభ్రత, సురక్షిత త్రాగునీరు, క్లోరినేషన్ ప్రక్రియ, స్వచ్ఛమైన నీటి సరఫరాపై వివరించారు. గ్రామాల్లో ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భ జలాలను పెంపొందించుకోవచ్చన్నారు.

ఈ వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్, జడ్పీసీఈవో రామ్‌రెడ్డి, ఎంఆర్వో ముస్కు సమ్మక్క, ఆర్ఐ మల్లయ్య, ఉపసర్పంచ్ పల్లె వైష్ణవి శ్యామ్, ఏఈవో హనుమంతు, పంచాయతీ కార్యదర్శి మహ్మద్ వాజిద్, అంగన్‌వాడీ టీచర్లు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



19వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్

మహబూబాబాద్ టౌన్,జూన్6,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, కమిషనర్ శనివారం 19వ వార్డులో వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణజ్ఞానేశ్వర్‌తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని డ్రైనేజీలు, పారిశుద్ధ్య సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు గత వర్షాకాలంలో బంధం చెరువు పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన వరద పరిస్థితులను వివరించారు. రాబోయే వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడనున్న నేపథ్యంలో అభివృద్ధి పనులు, డ్రైనేజి మెరుగుదల, ఇతర అత్యవసర పనులను వెంటనే చేపట్టాలని కోరారు. బంధం చెరువు పరిసర ప్రాంత ప్రజలకు వరదతో ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా అధికారులను కోరారు. వారి వెంట శానిటేషన్, టౌన్‌ప్లానింగ్ శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

గండి పూడ్చేది ఎప్పుడు...?

భీమదేవరపల్లి: జూన్ 6 (ప్రభాతవార్త)



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో ముంత తుఫాను భారీ వర్షాల కారణంగా గత సంవత్సరం వీరన్న చెరువు కట్ట తెగిపోవడంతో దాదాపు 50 ఎకరాల వ్యవసాయ భూమిలో పంటలు దెబ్బతిని రైతులు తీవ్ర నష్టాన్ని చవి చూశారు. అయితే ఘటన జరిగి సంవత్సరం గడిచినా ఇప్పటి వరకు చెరువు కట్ట మరమ్మతులు చేపట్టకపోవడం ఆందోళన కలిగిస్తోంది. కొత్తకొండ సర్పంచి రమ పలుమార్లు ఇరిగేషన్ శాఖ అధికారులను కలిసి సమస్యను వివరించి, చెరువు కట్ట పునరుద్ధరణ కోసం విజ్ఞప్తి చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు కట్ట దెబ్బతిన్న కారణంగా రైతులు భవిష్యత్తులోనూ ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువు గండి పునరుద్ధరణ పనులు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

వరంగల్ రీజియన్ లో డిప్యూటీ ఆర్ఎం తో సహా పలువురు డిపో మేనేజర్ల బదిలీలు

జూన్ 06, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్:

ఆర్టీసీ వరంగల్ రీజియన్ లో డిప్యూటీ రీజినల్ మేనేజర్ మెకానికల్ తో పాటు పలువురు డిపో మేనేజర్లను బదిలీ చేస్తూ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి ఐపీఎస్ ఆదేశాలు జారీ చేశారు. వరంగల్ రీజియన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) గా పనిచేస్తున్న పి. మహేష్ ను సికింద్రాబాద్ డివిజన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ గా బదిలీ అయ్యారు. వరంగల్ ఏటీఎంగా పనిచేస్తున్న ఎం. మల్లేశయ్య కొల్లాపూర్ డిపో మేనేజర్ గా నియమించారు. భూపాలపల్లి డిపో మేనేజర్ గా పనిచేస్తున్న అమంచ ఇందు ను బస్ భవన్ లోని హెడ్ ఆఫీస్ కి ఏటీఎం గా బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో యాదగిరిగుట్ట డిపో మేనేజర్ గా పనిచేస్తున్న సిహెచ్ మురళీకృష్ణ ను నియమించారు. జనగామ డిపో మేనేజర్ గా పనిచేస్తున్న ఎస్. స్వాతి ని చెంగిచెర్ల డిపోకు డిపో మేనేజర్ గా బదిలీ చేయగా, ఆమె స్థానంలో షాద్నగర్ డిపో మేనేజర్ గా పనిచేస్తున్న ఎం. ఉషా ను జనగామ డిపో మేనేజర్ గా నియమించారు. నర్సంపేట డిపో మేనేజర్ గా పనిచేస్తున్న కె. ప్రసూనలక్ష్మిని తొర్రూరు డిపో మేనేజర్ గా బదిలీ చేస్తూ ఆమె స్థానంలో మెట్పల్లి డిపో మేనేజర్ గా పనిచేస్తున్నాను ఎం. సరస్వతిని నర్సంపేట డిపో మేనేజర్ గా నియమించారు. తొర్రూర్ డిపో మేనేజర్ గా పనిచేస్తున్న వి. పద్మావతిని హైదరాబాద్ తార్నాక హాస్పిటల్ పిఓగా బదిలీ చేశారు. పరకాల డిపో మేనేజర్ గా పనిచేస్తున్న జి. రామ్ ప్రసాద్ ను మియాపూర్ బస్సు బాడీ బిల్డింగ్ యూనిట్ అసిస్టెంట్ వర్క్స్ మేనేజర్ గా బదిలీ చేయగా, మంచిర్యాల డిపో మేనేజర్ గా పనిచేస్తున్న టి. శ్రీనివాసులు ను పరకాల డిపో మేనేజర్ గా నియమించారు.

శిథిలావస్థలో ఉన్న ఇళ్లను వెంటనే ఖాళీ చేయించాలి

పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

పలు వార్డులలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

శిథిలావస్థలో ఉన్న ఇళ్లను వెంటనే ఖాళీ చేయాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ సూచించారు. శనివారం పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వార్డులలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభలను ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రమాదకరంగా ఉన్న ఇళ్లలో నివసించే వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. రోడ్లపై, డ్రైనేజీలలో చెత్త వేస్తే మున్సిపల్ యాక్ట్ 2019 నిబంధనల ప్రకారం భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ సభలో ఆర్డీఓ గంగయ్య మాట్లాడుతూ ఎసఐఆర్ ప్రక్రియకు ప్రజలు సహకరించాలన్నారు. టౌన్ సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పెండ్ర రాకేష్ యాదవ్, నాంపాని శ్రీనివాస్ యాదవ్, తోట ఫణీంద్ర భూపతి, ఎసఐ జలగం లక్ష్మణరావు, ఏఈ సతీష్,



అధికారులు పాల్గొన్నారు. పెద్దపల్లి మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగార్జున మాట్లాడుతూ అనావృష్టి పరిస్థితుల దృష్ట్యా రైతులు పంట మార్పిడి చేయాలని కోరారు. మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, బాలికలు హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్లు రాకేష్, శ్రీనివాస్, ఫణీంద్ర భూపతి, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ సతీష్, సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రెండో రోజు ప్రత్యేక వార్డుల సభ నిర్వహించారు. కమాన్ ప్రాంతంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 5 నుంచి 11 డివిజన్లు, 34 నుంచి 41 డివిజన్లతో పాటు 56, 57, 58 డివిజన్ల పరిధిలోని ప్రజల సమస్యలు, అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, పారిశుధ్య విభాగాల పనితీరు, భవన నిర్మాణ అనుమతులు, మాస్టర్ ప్లాన్ అమలు, అక్రమ నిర్మాణాల నియంత్రణ, సీజనల్ వ్యాధుల నివారణ, చెత్త నిర్వహణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రత్యేక కౌంటర్ల ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నగరపాలక సంస్థ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద లభించిన ..840 కోట్లతో నగరంలోని డ్రైనేజీ, రోడ్లు, మురుగు కాలువల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. డంప్ యార్డ్ సమస్య పరిష్కారంతో పాటు డీసిల్టింగ్ పనులు కూడా ప్రారంభించినట్లు తెలిపారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకం, పెన్షన్ దరఖాస్తుల పరిశీలన, 2027 జనగణన కార్యక్రమాల్లో ప్రజలు సహకరించాలని కోరారు. డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడం అధికారుల బాధ్యత అని అన్నారు. అర్బన్ చాలెంజ్ ఫండ్ నిధులతో కరీంనగర్‌ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నగరంలో పలు అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సంబంధిత డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

మానకొండూర్, ప్రభాతవార్త:

మండలంలోని నిజాయితీ గూడెం గ్రామానికి చెందిన రామగిరి మహేందర్ (32) అనే ఆటో డ్రైవర్ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు తెలిపారు. మానకొండూరు సీఐ శ్రీలత తెలిపిన వివరాల ప్రకారం.. నిజాయితీ గూడెం గ్రామానికి చెందిన రామగిరి మహేందర్ ఆటో డ్రైవర్ కు మే 30న, ఈదుల గట్టపెల్లి, ఎన్ హెచ్ 563 పై జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా, కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆరు రోజులపాటు చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య ప్రవంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు సిఐ తెలిపారు.

ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో శనివారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ సందర్శించారు.ఈ సందర్భంగా (ఉపాధి హామీ) కూలీల మోలిక వసతులు మంచినీరు,ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందిస్తున్నారా లేదా తెలుసుకొని,ఫీల్డ్ అసిస్టెంట్ తో వారికి కావలసిన సదుపాయాలు సమకూర్చమని చెప్పి,కూలీలకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.



మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి 4 రోజులు జైలు శిక్ష

పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ బి. శ్రీనివాస్

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 19 మందికి జరిమానా, శిక్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త: మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి 4 రోజులు జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చిందని పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ బి.శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 19 మందిని శనివారం స్థానిక కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా కేసును విచారణ జరిపిన జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎన్. మంజుల, ఆదిలాబాద్ రాసులపల్లికి చెందిన బుద్దుల మధుకర్ కు 4 రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారని ట్రాఫిక్ సీఐ బి. శ్రీనివాస్ వివరించారు. మద్యం మత్తులో వాహనాలను నడుపుతూ రోడ్లపై ప్రమాదాలకు కారకులు కావొద్దనే ఆలోచనతో చట్టపరంగా కఠిన శిక్షలు విధిస్తున్నట్లు పేర్కొన్నారు. మిగతా 18 మందికి కోర్టు 19500 రూపాయల జరిమానా విధించారని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల జైలు శిక్షలు తప్పవని ట్రాఫిక్ సీఐ బి.శ్రీనివాస్ హెచ్చరించారు.

కళాకారుడికి సన్మానం

మంథని ప్రభాతవార్త:మంథనికి చెందిన ప్రముఖ గాయకుడిగా పేరుగాంచిన ఏట రవిని తెలంగాణ భాష సాంస్కృత శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శనివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నటువంటి కళాకారులను ఘనంగా సన్మానం చేశారు. సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, ఏవో విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంథని పట్టణానికి చెందిన తెలంగాణ కళాకారులు ఏట రవిని ఘనంగా సన్మానిస్తూ ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు దుబాసి శ్రీనివాస్,చిలుక సమన్న, మమత,మామిడి విష్ణు,అంజలి,మహేష్, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

ప్రభుత్వ టీచర్‌కు రెండేళ్ల జైలు శిక్ష

కరీంనగర్ లీగల్, ప్రభాతవార్త:

బ్యాంక్ ఖాతాలో డబ్బులు లేవని తెలిసి చెక్ వ్రాసి ఇచ్చిన నేరంలో ప్రభుత్వ ఉద్యోగి ఘర్షకుర్తి రవికి కరీంనగర్ స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ చిరాగ్ మెహతా రెండు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఫిర్యాదు దారుని కథనం మేరకు... కరీంనగర్ జ్యోతినగర్ లో నివసిస్తున్న బెల్లం హరి ప్రసాద్, ధర్మారం మండలంలోని కమ్మర్‌ఖాన్ పేట గ్రామం ప్రభుత్వ టీచర్ ఘర్షకుర్తి రవిలు మంచి స్నేహితులు. రవి తన ఇంటి అవసరాల నిమిత్తం హరి ప్రసాద్ వద్ద 12 సెప్టెంబర్ 2015 న పది లక్షల రూపాయలు అప్పుగా తీసుకుని మూడు మాసలలో తిరిగి ఇస్తానని తెలిపారు. గడువు ముగిసిన తర్వాత రవిని డబ్బులు అడుగగా చెక్ వ్రాసి ఇచ్చాడు. రెండు సార్లు హరి ప్రసాద్ తన బ్యాంకు ఖాతాలో జమచేయగా చెక్కు ఇచ్చిన రవి ఖాతాలో డబ్బులు లేవని తెలిపారు. దాంతో హరి ప్రసాద్ తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీసులు పంపిన ఫలితం లేకపోవడంతో కోర్టులో రవి పై కేసు వేశారు. కేసు విచారించిన మేజిస్ట్రేట్ నిందితుడైన రవి కి రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు,13 లక్షల 60 వేల రూపాయలు బాధితునికి చెల్లించాలని తీర్పు ఇచ్చారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగరేణి బి గెస్ట్ హౌస్ వద్ద శనివారం రాత్రి 2గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో గాంధీనగర్‌కు చెందిన జంగ సాకేత్ (17) మృతి చెందాడు. స్నేహితులతో బయటకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి గంగానగర్ వైపు మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా గెస్ట్ హౌస్ వద్ద ఒక డిసిఎం వ్యాను ఎలాంటి ఇండికేటర్స్ వేయకుండా రోడ్డుపై పెట్టడం వల్ల ఆ వాహనాన్ని చూసుకోకుండా వెనుక వైపు నుండి వెళ్లి మోటార్ సైకిల్‌తో ఢీకొట్టడంతో జంగ సాకేత్‌కు బలమైన రక్త గాయాలు అయి మృతి చెందాడు. మృతుని తండ్రి జంగ బిక్షపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని వన్‌టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డి తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన సిలుమోజు విష్ణు (31) అను యువకుడు ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపానికి గురై క్షణికావేశం తో శుక్రవారం రోజున రాత్రి సమయంలో ఉరి వేసుకొని చనిపోయినట్లు మృతుడి సోదరుడు సిలుమోజు రాజ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. తన సోదరుడు పెట్టుకున్న వెల్డింగ్ షాప్ సరిగా నడవక పోవడం తో మానసికంగా ఇబ్బంది పడి అదే రేకుల షెడ్డు లో కరెంట్ సర్వీస్ వైరు తో ఉరి వేసుకొని చనిపోయినట్లు సోదరుడు రాజ్ కుమార్ తెలిపారు.

అధ్యాపక బృందం విస్తృత ప్రచారం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొత్త శ్రీదేవి ఆధ్యర్యంలో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు ప్రచారంలో భాగంగా మంగపేట, కునారం, గంగారం గ్రామాల లో నిర్వహించారు విద్యార్థిని విద్యార్థుల నుండి మంచి స్పందన లభించిందని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యార్థిని విద్యార్థులు ఎంపీసీ బైపిసి సీఈసీ మరియు హెచ్ యు సి గ్రూపులలో 50 విద్యార్థులు గ్రూపులలో ప్రవేశాలు పొందడం జరిగిందని. అదేవిదంగా ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా మన రాష్ట్ర ప్రభుత్వం ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం పెట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు వీటితోపాటు పాటుగా ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు దుస్తులు బూట్లు బెల్ట్ కాలేజీ బ్యాగ్ పుస్తకాలు ఫ్రీగా ప్రభుత్వం ఇవ్వడం అందిస్తుందని ఆమె తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆమెతోపాటుఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శ్రీధర్, స్వప్న, రమేష్, అరుణ, బాలరాజు, తిరుపతి, రమ, విజయ్‌లు ఉన్నారు



అవగాహన సదస్సు

కోరుట్ల రూరల్ ప్రభాతవార్త

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించరు . గ్రామసభలో వర్షాకాలంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, ఘన వ్యర్థాల నిర్వహణ, మొక్కల పెంపకం , సురక్షిత తాగునీటి సరఫరా, జల సంరక్షణ – మన సంరక్షణ వంటి ముఖ్య అంశాలపై చర్చించారు. ఎంపీడీవో వోదెల రామకృష్ణ మాట్లాడుతూ వర్షాకాలంలో పారిశుద్ధ్య



నిర్వహణ , నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం, ప్రతి ఇంటి నుండి వ్యర్థాలను తడి, పొడి,హానికర వ్యర్థాలుగా వేరు చేసి అందించడం, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం మరియు వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అలాగే తాగునీటి వనరులను పరిరక్షించి, నీటి వృథాను నివారించాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతంగా అమలుకు గ్రామస్థులందరూ భాగస్వాములు కావాలని, గ్రామాభివృద్ధి కోసం నిర్వహించే గ్రామసభల్లో చురుకుగా పాల్గొనాలని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామకృష్ణ, ఉపసర్పంచ్ సౌమ్య, పంచాయతీ కార్యదర్శి రవళిక , వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ స్టేట్ సెక్రటరీకి సన్మానం

కోరుట్ల : ప్రభాత వార్త



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ సెక్రటరీగా ఇటీవల నియామకమైన కొండ్లెపు అర్జున్ (మోచి) ని శనివారం కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ ద్యాగ గంగాధర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ద్యాగ గంగాధర్ మాట్లాడుతూ... పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించాలని పార్టీ పటిష్టతకు పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బర్కం నర్సయ్య, వార్డు సభ్యులు బర్కం బక్కన్న, ఏనుగందుల రమేష్, బర్కం వెంకటేశ్వర్లు, ద్యాగ వెంకన్న పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శివ కేశవులు వేరు కాదు

బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ

కోరుట్ల, టౌన్, ప్రభాత వార్త



విశ్వాన్ని నడిపించే శివకేశవులు ఇరువురు వేరువేరు కాదని, మనము చూసే చూపులు, చేసే భావనలో తేడా మాత్రమేనని శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న అష్టాదశ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా 6వ కార్యక్రమంగా శ్రీ వామన మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం శనివారం కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో ఘనంగా ప్రారంభమైంది. మొదట ప్రముఖ న్యాయవాది సమితి న్యాయ సలహాదారు తోకల రమేష్ దంపతులు గురువందనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రవచనంలో భాగంగా మహేశ్వరశర్మ మాట్లాడుతూ కొందరు ఆ పరమాత్మను శివునిగా తలిస్తే, మరికొందరు ఆ పరబ్రహ్మను విష్ణుమూర్తిగా కొలుస్తున్నారన్నారు. ఎవరు ఎలా భావించుకొని పూజించినా తప్పులేదు కానీ, మా విధానమే గొప్పది, మా దేవుడే గొప్ప అనడమే సనాతన ధర్మానికి అవరోధం అన్నారు. ప్రపంచానికి అవసరమైన ఎన్నో అద్భుతమైన విషయాలను వేదవ్యాస మహర్షి ఖిఅష్టాదశ మహా పురాణాల్లోఖి పొందుపరిచారన్నారు. పులస్త్య మహాముని, నారద మహర్షికి వామన అవతార విశేష కథను తెలపడం ఖివామన మహాపురాణంఖిలో చెప్పబడిందని మహేశ్వరశర్మ వివరించారు. 12వ తేదీ శుక్రవారం వరకు 7 రోజుల సప్తాహంగా ఈ కార్యక్రమం కొనసాగుతుంది. సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్, పురాణ కమిటీ కన్వీనర్ చౌదరి సూర్యాకాంత్, వాసవి మాత ఆలయ చైర్మన్ పడిగెల పవన్, నిర్వహకులు భోగ శ్రీధర్, దొంతుల సుందర వరదరాజన్, గుండేటి భృగుమహర్షి, వోటారి చిన్నరాజన్న, వనపర్తి చంద్రం, ఎనుగందుల శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వర్షాకాలం లో వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ఏడో వార్డు కౌన్సిలర్ కొత్త సుమలత గంగారెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త;



వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో పట్టణంలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉన్నందున, ప్రజలు తడి చెత్త, పొడి చెత్త నువ్వు వేరు చేసి మునిసిపల్ వాహనాల్లో వేయాల్సిందిగా ఏడో వార్డ్ కౌన్సిలర్ కొత్త సుమలత గంగారెడ్డి కోరారు. ఈ మేరకు 99 రోజుల ప్రజా పాలన లో భాగంగా చివరి రోజు పట్టణంలోని ఏడవ వార్డులో సమావేశం నిర్వహించారు. సమావేశంలో వైద్య శాఖ, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, మున్సిపల్ శాఖ, విద్యుత్ శాఖ తోపాటు పాలు శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొనగా ఆయా శాఖల పరిధిలో వ్యవహరించాల్సిన, పాటించాల్సిన విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కమిషనర్ నాగరాజు, ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ రాజన్నల రాజు, వైద్య శాఖ నుంచి వెంకటస్వామి, ఇతర శాఖల అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజలదే

కౌన్సిలర్స్ ఫోరం అధ్యక్షులు సుజిత్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:

పట్టణంలో ప్రజలు వారి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎలాంటి చెత్తచెదారం రోడ్లపై, ఇంటి పరిసర ప్రాంతాల్లో వేయవద్దని, అప్పుడే పరిసరాలు పరిశుభ్రంగా ఉండి అంటూ వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని చొప్పదండి మున్సిపల్ కౌన్సిలర్ ఫోరం అధ్యక్షులు గుర్రం సుజిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం చొప్పదండి పట్టణంలో 9, 10 వార్డులలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ముగింపు సమావేశం చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొని ప్రజలకు, రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. వార్డులకు సంబంధించిన పలు సమస్యలను చైర్పర్సన్ సరిత దృష్టికి తీసుకెళ్లగా వాటిని పరిష్కరిస్తామని చైర్పర్సన్ సరిత హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ నాగరాజు, 9వ వార్డు కౌన్సిలర్ గుర్రం రాజేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వార్డు ల ప్రజలు పాల్గొన్నారు.



బీజేపీ జగిత్యాల జిల్లా కార్యదర్శి గా సుధవేణి మహేష్ గౌడ్

కోరుట్ల, టౌన్, ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీజేపీ కార్యదర్శి గా సుధవేని మహేష్ గౌడ్ ను నియమిస్తూ జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనూప్ రావు, రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్ మరియు పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మినారాయణల సమక్షంలో కోరుట్ల పట్టణా నికి చెందిన సీనియర్ నాయకులు సుధవేణి మహేష్ గౌడ్ కు జిల్లా కార్యదర్శి గా నియామక పత్రం అందజేశారు . ఈసందర్భంగా సందర్భంగా సుధవేణి మహేష్ మాట్లాడుతూ జిల్లా కార్యదర్శిగా నాకు అవకాశం కల్పించిన ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, సహకరించిన జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనూప్ రావు,రాష్ట్ర ఓబీసీ నాయకులు రుద్ర శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మినారాయణ, మరియు పట్టణ బీజేపీ,బీజేవైయమ్ నాయకులకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపల్లి సాగర్ ఎర్ర రాజేందర్ మ్యాకల గణేష్ గిన్నెల శ్రీకాంత్ రాగంశెట్టి సాయి అందుర్తి రమేష్ నారవేణి విజయ్ బల్క ప్రేమ్ సాగర్ మరియు మండల నాయకులు అంబల్ల సుదర్శన్ సంకు నరేందర్ బొలిశెట్టి రాజేందర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్‌కు ఎంపికైన భీమారం హైస్కూల్ విద్యార్థినులు

భీమారం, ప్రభాతవార్త





భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థినులు దురిశెట్టి మైత్రి, మండాజి నిధి నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)2025 విద్యా సంవత్సరానికి ఎంపికయ్యారు మండలం నుంచి ఎంపికైన ఇద్దరు విద్యార్థులు కూడా భీమారం ప్రభుత్వ పాఠశాలకు చెందిన వారే కావడం విశేషం. పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించడం వల్లే ఈ విజయం సాధ్యమైందని ప్రధానోపాధ్యాయులు జవ్వాజి అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఉపాధ్యాయులు అభినందించగా, సర్పంచ్ చెక్కపెల్లి స్వాతి సంజీవ్, ఉపసర్పంచ్ దామర పరమేష్, పాఠశాల కమిటీ చైర్మన్ ద్యావనపెల్లి సరోజ, గ్రామ పాలకవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

పోరుమల్లలో సామూహిక సీమంతాలు

టేక్ హోమ్ రేషన్ పంపిణి..

మేడిపల్లి :: ప్రభాత వార్త

మండలం లోని పోరుమల్ల గ్రామములో సర్పంచ్ గుయ్య అంజయ్య అధ్యక్షతన సిడిపిఓ జయప్రద ఆధ్వర్యంలోశనివారం లబ్ధిదారులకు టేక్ హోమ్ రేషన్ పంపిణీ ,సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో అందించే సేవలు పూర్తిస్థాయిలో గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు..సిడిపిఓ జయప్రద మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో అందించే బాలామృతం చాలా విలువైనదని,పూర్వకాలంలో దేవతలు వాడిన అమృతంతో సమానమని దుర్వినియోగం చేయరాదని అన్నారు. ఇంచార్జి సిడిపిఓగా పనిచేసిన మమత మాట్లాడుతూ అంగన్వాడీ పిల్లలకు ఆటపాటలతో మరియు స్వేచ్ఛాయుత వాతావరణం లో విద్య అందించబడుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ ఫైనీ మాధ్యూ, భాగ్యలక్ష్మి ,అంగన్వాడీ టీచర్లు శంకరమ్మ, విజయ, శ్రీలత, రాధ, రవళి, ఆయమ్మ ,తల్లులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు



భైంసా అభివృద్ధికి సమష్టి కృషి అవసరం

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి: జూన్ 06, ప్రభాతవార్త:



భైంసా మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం భైంసా మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపాలిటీ అభివృద్ధి సమీక్ష సమావేశంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని వెంటనే పరిష్కరించేలా అధికారులు పనిచేయాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించి పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి విభేదాలకు తావు లేకుండా అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. ప్రతి వార్డులో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా కౌన్సిలర్లు చొరవ చూపాలని కోరారు. సమస్యలు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించాలని పేర్కొన్నారు. ప్రజలంతా సామరస్య వాతావరణంలో కలిసి మెలిసి జీవించాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల పిలుపునిచ్చారు. సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. వ్యక్తిగత దూషణలు, విద్వేషపూరిత వ్యాఖ్యలు లేదా కల్లోలాలు సృష్టించే విధంగా వ్యవహరించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. సమావేశంలో ఏఎస్పీ సాయి కిరణ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నీట్ పరీక్షలను పూర్తి బందోబస్తు మధ్య నిర్వహించాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 6, ప్రభాతవార్త :



నీట్ పరీక్షలను పోలీసు బందోబస్తు మధ్య పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సూచించారు. శనివారం హైదరాబాద్ నుండి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, ఆరోగ్య కార్యదర్శి క్రిష్టియానా, శాంతి భద్రతల డిజి మహేష్ భగవత్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పిలు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో నీట్ పరీక్ష నిర్వహణతో పాటు పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జూన్ 21వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించనున్న నీట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. నైరుతి రుతుపవనాలు త్వరలో రాష్ట్రంలో ప్రవేశిస్తున్నందున యాసంగి వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, కొనుగోలు ప్రక్రియ చివరి దశలో ఉన్నందున రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 9వ తేదీన హైదరాబాద్ లోని పరేడ్ మైదానంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు బస్సులు అందజేసే కార్యక్రమం ఉన్నందున మహిళలను బస్సులలో జాగ్రత్తగా హైదరాబాద్ కు తీసుకురావాలని, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత, ఎస్పి నితికా పంత్, అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్ లతో కలిసి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21న నిర్వహించే నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిబంధనల ప్రకారం పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి దశలో ఉన్నందున తూకం వేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు తరలించెందుకు చర్యలు తీసుకొన్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 9న హైదరాబాద్ లోని పరేడ్ మైదానంలో స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా బస్సుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా నుండి మండలానికి ఒక బస్సు చొప్పున 15 బస్సులలో స్వయం సహాయక సంఘాల మహిళలను తరలించడానికి చర్యలు తీసుకున్నామని, హైదరాబాద్ కు బస్సులు సురక్షితంగా చేరుకునేలా పూర్తిస్థాయి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, నీట్ పరీక్షల ముఖ్య పర్యవేక్షకులు, జిల్లా పౌర సరఫరాల మేనేజర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు, చిన్నారుల రక్షణే ధ్యేయం

భరోసా కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ పోలాస గ్రామం పట్టణ బస్‌స్టాండ్ ప్రాంతాలలో భరోసా కేంద్రం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక సదస్సులు నిర్వహించారు.ఈ సందర్భంగా భరోసా కేంద్రం అందిస్తున్న వివిధ సేవలు,పోక్సో చట్టం,అత్యాచార నిరోధక చట్టాలు,సైబర్ స్టాకింగ్,సైబర్ నేరాలు,బాల్య వివాహాల నిషేధ చట్టాల గురించి ప్రజలకు అధికారులు సమగ్రంగా వివరించారు. మహిళలు, చిన్నారుల రక్షణకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు.అలాగే 100,1098, 1930,181 హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగం,లింగ సమానత్వం లింగ సున్నితత్వం గురించి తెలియజేస్తూ, పోక్సో చట్టం కింద నేరాలకు పడే కఠిన శిక్షల గురించి స్పష్టం చేశారు.ప్రజలు సైబర్ నేరాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని,పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా సూచించారు.



టిపిఇసిఇటి2026 ఫలితాలు విడుదల

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:తెలంగాణ శారీరక విద్య ఉమ్మడి ప్రవేశ పరీక్ష2026 ఫలితాలు శనివారం హైదరాబాద్ లో విడుదల చేసినట్లు ఒక ప్రకటనలో శాతవాహన యూనివర్సిటీ అధికారులు పేర్కొన్నారు. తెలంగాణలోని విశ్వవిద్యాలయాలు,అనుబంధ కళాశాలలు అందించే రెండు సంవత్సరాల బిపిఇడి, డిపిఇడి కోర్సులలో 202627 విద్యా సంవత్సరానికి ప్రవేశం కోసం, కరీంనగర్‌లోని విశ్వవిద్యాలయం నిర్వహించిన టిపిఇసిఇటి ను 31 మే 2026 నుండి 3 జూన్ 2026 వరకు నిర్వహించినట్లు తెలిపారు.ఫలితాలను ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి, శాతవాహన వైస్ చాన్సలర్ ఆచార్య ఉమేష్ కుమార్, సెట్ కన్వీనర్ రాజేష్ కుమార్, వైస్ చైర్మన్ ఆచార్య పురుషోత్తం, సెక్రటరీ ఆచార్య శ్రీరామ్ వెంకటేష్, ఆచార్య సునీల్ కుమార్, ఆచార్య ప్రభాకర్ రెడ్డి, వ్యాయామ ఆచార్యులు పాల్గొని ఫలితాలు విడుదల చేసినట్లు పేర్కొన్నారు.



ఎల్ నినో ప్రభావం రైతులు అప్రమత్తంగా ఉండాలి

ఖచ్చితమైన ఓటర్లు నమోదు చేసుకోవాలి: తహసిల్దార్

ఓదెల-ప్రభాతవార్త:



ఓదెల మండలం లోనీ కోలనూర్, బాయమ్మపల్లి, పోత్కపల్లి, కనగర్తి గ్రామాల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు గ్రామ సభల ముఖ్య ఉద్దేశం ఎల్ నీ నో ప్రభావం వలన వర్షాలు, పంటల సాగు, కేతి బచావో అభియాన్ కేంద్ర ప్రభుత్వ క్యాంపెయిన్, రానున్న వర్షాకాలం లో అంటురోగాలు వ్యాధుల నివారణ అప్రమత్తత, తడి చెత్త, పొడి చెత్త సేకరణ , సర్ ఓట్ నమోదు లాంటి వివిధ అంశాల పై మండల అధికార యంత్రాంగం ఆధ్వర్యం లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ, ప్రస్తుతం దేశం లో ఎల్ నినో ప్రభావం వలన మండలం లో అసమానత వర్షాలు అలాగే సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి రైతు సోదరులు సంప్రదాయ వరి పంట కంటే ఆరు తడి పంటలు, తక్కువ నీటి వినియోగం పంటలు సాగు చేసుకోవాలి అన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో వరి పంట సాగు చేసే రైతులు తక్కువ పంట కాలం (120125 రోజులు) వ్యవధి ఉన్న వరి పంట రకాలను ఎంపిక చేసుకోవాలి అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం " కేతి బచావో సేవ్ ఫార్మ్" అనే నినాదం క్యాంపెయిన్ నిర్వహిస్తుంది అని తెలిపారు. ఇందులో, రైతులు పంట వ్యర్థాలను కలచకుండా, భూమిలో దున్నడం, రసాయనిక ఎరువులు తక్కువ వాడటం , గడ్డి పురుగు మందులు మోతాదు లో వాడటం ద్వారా సేంద్రీయ వ్యవసాయం చేయాలి అని కోరారు. అదేవిధంగా రైతులు ఈ వానాకాలం లో సరైన వర్షపాతం (5060) నమోదు అయిన తరువాత విత్తనాలు విత్తుకోవాలి కోరారు అలాగే తహశీల్దార్ ధీరజ్ కుమార్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ద్వారా ఖచ్చితమైన ఓటర్లు నమోదు చేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా ఇతర దేశాల నుండి వచ్చిన వారికి ఓటు హక్కు తీసివేయడం జరుగుతుంది అన్నారు ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు గ్రామాలలో బిఎల్ ఓ ల దగ్గర నమోదు చేసుకోవాలన్నారు ఎంపీడీవో అనిల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం ఉండాలి అన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరు వేరు గా సేకరించి డంపింగ్ యార్డ్ కి పంపించాలి అన్నారు ఈ సందర్భంగా " ఎల్ నినో" పట్ల అప్రమత్తం ఉండాలని కోరారు ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల సర్పంచులు పల్లె కనకయ్య, పడాల భాగ్యలక్ష్మి రాజు అంబాల సారమ్మ కొమురయ్య చొప్పరి సంధ్యారాణి వివిధ గ్రామాల పాలక వర్గ సభ్యులు, గ్రామాల ప్రజలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

ఎన్.ఎం.ఎం.ఎస్ కు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థిని

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజక వర్గంలోని ఇల్లందకుంట మండలం టేకుర్తి మోడల్ స్కూల్లో ఎనిమిదవ తరగతి పూర్తి చేసిన వి. వేదశ్రీ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్.ఎం.ఎం.ఎస్) కు ఎంపికైనట్లు శనివారం పాఠశాల ప్రిన్సిపాల్ డి. అయిలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం నవంబర్ లో జరిగిన పరీక్షలో అత్యున్నత మార్కులతో మంచి ప్రతిభ కనబరిచి ఈ స్కాలర్ షిప్ కు వేదశ్రీ అర్హత సాధించిదన్నారు. శుక్రవారం ప్రకటించిన ఫలితాల జాబితాలో వేదశ్రీ 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు ప్రతి సంవత్సరం నెలకు వేయి రూపాయల చొప్పున 12 వేల రూపాయల స్కాలర్ షిప్ లభిస్తుందన్నారు. ఈ విజయం సాధించడం పట్ల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు వేదశ్రీ ని అభినందించారు. జాతీయస్థాయి స్కాలర్ షిప్ కు మోడల్ స్కూల్ విద్యార్థిని వేదశ్రీ ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

కేటీఆర్ ను కలిసిన ఎన్నారైలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకల కోసం మలేషియాలో మూడు రోజుల పర్యటనకు వెళ్లిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను సింగపూర్ లో ఉంటున్న తెలంగాణ ఎన్నారైలు మలేషియా పోయి కేటీఆర్ ను కలవడం జరిగిందనీ ఒక ప్రకటనలో శనివారం పేర్కొన్నారు.కేటీఆర్ ను కలిసిన వారిలో టిసిఎస్ తెలంగాణ సొసైటీ మెంబర్,తెలుగు సమాజం మెంబర్ కలవడం జరిగిందనీ తెలిపారు. పెద్ది చంద్రశేఖర్ రెడ్డి,శేఖర్,రంజిత్ రావు, కోటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బైరి రవి,భాస్కర్ గుప్తా, రమణ, చెట్ల విక్రం, సల్ల కృష్ణ, విజయ్, జిత్తు కిరణ్, ప్రసాద్,అనసూరు రవిలు కేటీఆర్ ను కలిసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే వార్డుల అభివృద్ధికి కృషి

మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో శనివారం వార్డు సభలు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 4 నుంచి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్న వార్డు సభలలో భాగంగా పలువురు వార్డులకు సంబంధించిన సమావేశాలు జరిగాయి. 8, 9, 10, 20వ వార్డులకు సంబంధించిన వార్డు సభను కళానగర్ గణపతి షెడ్‌లో నిర్వహించగా, 11వ వార్డు సభను వెంకట్రావుపేట గ్రామపంచాయతీ భవనంలో, 12వ వార్డు సభను డీడీ నగర్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సభల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మున్సిపాలిటీ చేపడుతున్న అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, మురికి కాలువల పూడికతీత, రహదారులు మరియు వీధిదీపాల నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటరు నమోదు, తాగునీటి సరఫరా, వర్షాకాలంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, మొక్కల



పెంపకం, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, వార్డు అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రతి వార్డును పరిశుభ్రంగా, అభివృద్ధి దిశగా తీర్చిదిద్దేందుకు ప్రజలు చురుకుగా సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజలు అవగాహనతో ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్, డీఈఈ నాగేశ్వర్ రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ రాజ్‌కుమార్, సంబంధిత వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

విద్యుత్తును పొదుపుగా వాడండి

ఎస్ ఈ సుదర్శనం.



మల్లాపూర్, ప్రభాతవార్త: విద్యుత్ ను ప్రతీ ఒక్క వినియోగదారులు పొదుపుగా వాడాలని విద్యుత్ శాఖ ఎస్ ఈ సుదర్శనం అన్నారు. మల్లాపూర్ మండలంలోని 33/11 కెవి మొగిలిపేట సబ్‌స్టేషన్ నుండి 33/11 కెవి న్యూ ధర్మరాజ్‌పల్లి సబ్‌స్టేషన్ వరకు నూతనంగా నిర్మించిన 33 కెవి ఇంటర్‌లింక్ విద్యుత్ లైన్ ను విద్యుత్ శాఖ ఆపరేషన్ ఎస్ ఈ సుదర్శనం శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ పొదుపుగా వాడి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన అన్నారు. ఈ నూతన ఇంటర్‌లింక్ లైన్ ప్రారంభంతో మొగిలిపేట మరియు న్యూ ధర్మరాజ్‌పల్లి సబ్‌స్టేషన్లకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. అదేవిధంగా 33 కెవి సిర్పూర్ ఫీడర్ మరియు 33 కెవి వి.వి.రావుపేట ఫీడర్ లు పరస్పరం అనుసంధానం కావడంతో విద్యుత్ వ్యవస్థ మరింత బలోపేతం అయింది. ఈ ప్రాజెక్టు ద్వారా ఏదైనా సాంకేతిక లోపాలు లేదా నిర్వహణ పనుల సమయంలో ప్రత్యామ్నాయ మార్గంలో విద్యుత్ సరఫరా కొనసాగించేందుకు అవకాశం కలుగుతుంది. దీంతో విద్యుత్ అంతరాయాల వ్యవధి తగ్గడంతో పాటు వినియోగదారులకు మరింత నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు వీలు కలుగుతుంది. ఈ విద్యుత్ ఇంటర్‌లింక్ లైన్ ఏర్పాటు ద్వారా మల్లాపూర్ మండలంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు, రైతులకు, వాణిజ్య వినియోగదారులకు విశ్వసనీయమైన విద్యుత్ సేవలు అందనున్నాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఈ ఆపరేషన్ మెట్‌పల్లి కన్సక్షన్ డి.మధుసూదన్ డి.ఈ ఆపరేషన్ జగిత్యాల కె.గంగారం , ఏ డి ఈ మల్లాపూర్ .జె.అమరేందర్ ఏఈ లు, సబ్ ఇంజనీర్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

సర్పంచ్ బండి రాజేష్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త : ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని కాపాడుదాం అని సర్పంచ్ బండి రాజేష్ పిలుపునిచ్చారు. గోదూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ స్టీల్ బ్యాంక్ నిర్వహణ బాధ్యతను శ్రీ వినాయక మహిళా సంఘం ఆధ్వర్యంలో అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజేష్ మాట్లాడుతూ స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు శ్రీ వినాయక మహిళా సంఘం విఓ త్రివేణి వద్ద అందుబాటులో ఉంటాయని, గ్రామ ప్రజలు ఇకనుంచి మీ ఇంట్లో జరిగే శుభకార్యాలకు శ్రీ వినాయక మహిళా సంఘం వారిని సంప్రదించి స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు మాత్రమే వాడవలెనను. పండుగలు కావచ్చు, ఇతర కార్యక్రమాలు కావచ్చు, మీ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, ప్లాస్టిక్ నిషేధానికి గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీకి సహకరించాలని కోరుతున్నారు. ప్రజలకు ఇబ్బంది



కలగకూడదనే ఉద్దేశంతో ప్రత్యామ్నాయంగా గ్రామ పంచాయతీ తరఫున ఈ స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేశామని, ఇకనుంచి కిరాణా షాపులలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మినా, శుభ, అశుభ కార్యక్రమాలలో వినియోగించినా కచ్చితంగా 5000/ రూపాయల జరిమానా వినిపిస్తామని హెచ్చరించారు. ఇది మన అందరి ఆరోగ్యాన్ని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చేస్తున్న కార్యక్రమం ప్రతి ఒక్కరూ దీనికి బాధ్యతగా సహకరించాని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఓంకారి లక్ష్మణ్, పురుషోత్తం, రాజ గంగారం, సునీత, రాజ్యలక్ష్మి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

మెట్ పల్లి పట్టణ అభివృద్ధే లక్ష్యంగా కృషి

మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త: పట్టణ అభివృద్ధే లక్ష్యంగా, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని చైర్మన్ మైలారపు లింబాద్రి తెలిపారు. శనివారం పట్టణం లోని 7వ వార్డులో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి కౌన్సిలర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి మున్సిపాలిటీ కృషి చేస్తోందన్నారు. డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం చేయడం ద్వారా పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడి ప్రజలకు ఎంతో ఉపయోగం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, 7వ వార్డు కౌన్సిలర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందామని హిందూ సమ్మేళనం నిర్వహణ కమిటీ సభ్యులు అన్నారు. మండలం లోని వేములకుర్తి గ్రామంలో ఇటివల హిందూ సమ్మేళన కమిటీ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం జరగగా సమ్మేలనం నిర్వహకోసం సహకారాన్ని అందించిన దాతలకు జుట్ బ్యాగ్ లను పంపిణీ చేయగా కార్యక్రమం ను గ్రామ సర్పంచ్ తరి రామనుజం ప్రారంభం చేశారు. అనతరం ఇంటిటికీ వెళ్ళి దాతలకు అందచేశారు. పర్యవరణ రక్షణ కోసం ప్రతిఒక్కరు కృషి చేసి ప్లాస్టిక్ వినియోగంను తగ్గించి ఈచిన్న మార్పు రెపటీ తరంకు నాది కావలని సుచించారు. ఈకార్యక్రమంలో హిందూ సమ్మెలన సమితి అధ్యక్షుడు కోటగిరి అశోక్, గుమ్మల తిరుపతి, కోటగిరి రమేష్, అకు రాజేంధర్, రెడ్డవేన అజయ్, అంకతి భరత్ కుమార్, పుప్పాల వెంకటేష్, ఎడిపెళ్ళి మురళి, కోంపెల్లి రాజం, దోనికెన రాజేష్, పంచాయతీ కార్యదర్శి బలచందర్ తదితరులు పాల్గొన్నారు.

14వ వార్డులో చిన్నారుల ఉచిత టీకాల వైద్య శిబిరం

పాల్గొన్న కౌన్సిలర్ దొనికేల శిరీష నవీన్



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : పట్టణంలోని 14వ వార్డులో ఆరోగ్య ఉపకేంద్రం ఆధ్వర్యంలో చిన్నారులకు ఉచిత టీకాల శిబిరం శనివారం నిర్వహించారు. చిన్నారులను వివిధ అంటువ్యాధుల నుంచి రక్షించేందుకు ప్రభుత్వం చేపడుతున్న సాధారణ టీకాల కార్యక్రమంలో భాగంగా ఈ టీకాలను వైద్య సిబ్బంది అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దొనికల శిరీష నవీన్ తల్లిదండ్రులకు టీకాల ప్రాముఖ్యతను వివరించి, ప్రతి చిన్నారికి నిర్దేశిత సమయంలో అన్ని టీకాలు వేయించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు టీకాలు అత్యంత కీలకమని సూచించారు. అనంతరం చిన్నారులకు తల్లిదండ్రు లు టీకాలు వేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు చంద్రకళ, ఏఎన్ఎంలు బి. సుజాత, ఇందిరా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓగా కాసుల కృష్ణవేణి బాధ్యతల స్వీకరణ

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త జూన్ 6: ములుగు రెవెన్యూ డివిజనల్ అధికారిగా (ఆర్డీఓ) కృష్ణవేణి శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనం తరం జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అంద జేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

గంభీరావుపేట, ప్రభాతవార్త

:ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అన్ని వసతులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చదివించాలని ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని బోధన విధానం, ఉచిత పుస్తకాలు, మధ్యాహ్న భోజనము, స్కాలర్షిప్ వంటి సౌకర్యాల ను తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లల్ని చేర్పించాలంటూ ప్రచారం నిర్వహించారు. విద్యాపరంగా ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల అవకాశాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారుపాక బాల ఎల్లయ్య, ఉపాధ్యాయులు శ్రీహరి, దేవేంద్రం, రవి, శ్రీనివాస్, పాఠశాల సబ్ ఆర్డినేట్ వెంకటేష్ లతోపాటు తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధికి రూపకల్పన

గ్రామ సభలలో తహసిల్దార్ మారుతి రెడ్డి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధికి కార్యచరణ రూపకల్పన రూపొందించవచ్చునని తహసిల్దార్ మారుతీ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే గ్రామసభలు గ్రామ ప్రగతికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గంభీరావుపేట మండల కేంద్రంతోపాటు నాగంపేట దమ్మన్నపేట జగదాంబ తండా ముస్తఫా నగర్ గ్రామాలలో శనివారము అధికారులతో కలిసి గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ వర్షాకాల సన్నద్ధత, పంట మార్పిడి, వ్యవసాయ, ఉద్యానవన శాఖల కార్యాచరణ ప్రణాళిక, బడి బాట, ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, విపత్తుల నిర్వహణ, పారిశుద్ధం, మొక్కల పెంపకం, జల సంరక్షణ, అరైవ్‌అలైవ్ తదితర అంశాలపై ప్రజలకు క్లుప్తంగా అవగాహన కల్పించారు. మండల వ్యాప్తంగా వివిధ శాఖల ద్వారా అధికారులు ఏయే కార్యక్రమాలు చేపడుతున్నారు ప్రజలకు అవగాహన కలిగి ఉండాలన్నారు. వర్షాకాలం ఆరంభమైన దృష్ట్యా పంటల సాగు, పారిశుద్ధ్య నిర్మూలన, వ్యాధులు ప్రబలకుండా తీసుకునే చర్యలు,



పర్యావరణ పరిరక్షణ మొక్కల పెంపకం తదితర అంశాలపై ఆయా శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ సర్ ద్వారా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు మల్లు గారి పద్మ, మద్దుల రాజిరెడ్డి, దుంపల చంద్రశేఖర్ రెడ్డి, బండ సుకన్య ఎంపీడీవో రాజేందర్, ఎంపీఓ సుధాకర్, ఏపీవో అరుణ, వైద్యాధికారి అభినయ్, విద్యాధికారి గంగారాం, గ్రామ సమైక్య జిల్లా అధ్యక్షురాలు భాగ్య లతోపాటు ఉప సర్పంచ్ లు పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం కార్యకర్తల తో పాటు వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

28వ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

అఖిలభారత పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం 28 వ మహాసభ పోస్టర్ లను శనివారం శివాలయం దేవస్థానం ఆవరణలో అఖిల భారత పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ బొజ్జయ్య , మునిసిపల్ చైర్పర్సన్ జిందం కళ ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా హాజరై కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌరవ మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ మాట్లాడుతూ జూలై 21 వ, 22వ తేదీలలో అ ఖిలభారత పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం 28 వ మహాసభ ను శ్రీరంగం క్షేత్రంలో నిర్వహించబడుతుందని తెలిపారు. పద్మ బ్రాహ్మణ పురోహితులను గౌరవించుకుని వారి ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం గా పూజా కార్యక్రమాలను నిర్వహించుకుంటూ వారిని గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, అఖిల భారత పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం ప్రధాన కార్యదర్శి ఆడెపు హరీష్ పంతులు , తాటిపాముల పుండలీకానంద పంతులు మాచర్ల కేశవమూర్తి పంతులు, నోముల రమేష్ ఋషి, గోషికొండ మురారి పంతులు వాసాల మనోహర్ పంతులు కోడూరు విజయభాస్కర్ పంతులు గారు,సిరిసిల్ల పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు గోలి వెంకటరమణ , బోల్లి రామ్మోహన్ , కట్టెకోల లక్ష్మీనారాయణ , మండల సత్యం , ఏనుగుల ఎల్లయ్య , పద్మ బ్రాహ్మణ పురోహితులు కుల బాంధవులు మొదలగువారు పాల్గొన్నారు.

అగ్నివీర్‌లో ఎంపికైన అన్నదమ్ములకు సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన ఓదెల ఆనంద్, శివ కుమార్ అన్నదమ్ములు ఇటీవల అగ్నివీర్‌లో ఎంపికై భారత సైన్యంలో ఉద్యోగాలు సాధించిన సందర్భంగా శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. దేశానికి సేవ చేయడం అదృష్టమన్నారు. ఈ కార్యక్రమం లోసర్పంచ్ మామిడి రాజు, వార్డు సభ్యులు కార్తిక్, రాకం సుమన్, యువజన సంఘ సభ్యులు ఒగ్గ మధు, దాసరి శివరామ్, గంగం అనిల్, మహేందర్ రెడ్డి, నరేష్, అనిల్, వెంకటేష్, బాబు, నిఖిల్, నరే ష్, సన్నీ, రాజు, నవీ న్, ప్రవీణ్, అశ్విత్, రాము, మధు పాల్గొన్నారు.

నాగం పేటలో గ్రామసభ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గంభీరావుపేట మండల నాగంపేట గ్రామంలో అధికారులు శనివారము గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి అధ్యక్షతన గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ ఏర్పాటు చేశారు. వివిధ అంశాల పనితీరు చేయవలసిన పనులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారులు ప్రజలకు క్లుప్తంగా అవగాహన కల్పించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ సర్ ద్వారా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీవో రాజేందర్, ఎంపీఓ సుధాకర్, ఏపీవో అరుణ లతోపాటు ఉప సర్పంచ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు వివిధ శాఖల అధికారులు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

అనుమతిలేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద వంశీకృష్ణ రాష్ట్రంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద వంశీకృష్ణ శనివారం డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ గుర్తింపు లేకుండానే శిశు నుండి 10వ తరగతి వరకు విద్యార్థులను మోసం చేస్తూ తరగతులు నిర్వహిస్తున్నాయని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం గుర్తింపు లేని పాఠశాలలు నడపడం చట్టవిరుద్ధమన్నారు. అనుమతి లేని బడుల్లో చదివితే విద్యార్థులకు భవిష్యత్తులో కష్టాలు తప్పవన్నారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి పాఠశాలలను మూసివేసి, విద్యార్థులను గుర్తింపు ఉన్న పాఠశాలల్లో చేర్చాలన్నారు. లేని పక్షములో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటు పడాలి



ఇల్లంతకుంట , ప్రభాతవార్త

:గ్రామాల ప్రగతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ ఎంపిడివో శశికళ సూచించారు. 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలములోని వల్లంపట్ల, కంది కట్కూరు, కిష్టారావు పల్లె, ఓబుళాపూర్, గూడెపు పల్లె, వెల్జీపూర్, రహీంఖాన్ పేట, వంతడుపుల, రంగంపేట గ్రామాలలో శనివారం జరిగిన గ్రామ సభలో పాల్గొన్నారు. ఆయా గ్రామ సర్పంచుల అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రగతికి సమావేశాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ వర్షాకాల సన్నద్ధత, పంట మార్పిడి, వ్యవసాయ, ఉద్యానవన శాఖల కార్యాచరణ ప్రణాళిక, బడి బాట, ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, విపత్తుల నిర్వహణ, పారిశుద్ధం, మొక్కల పెంపకం, జల సంరక్షణ, అరైవ్‌అలైవ్ తదితర అంశాలపై ప్రజలకు క్లుప్తంగా అవగాహన కల్పించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ సర్ ద్వారా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. అయితే రహీంఖాన్ పేట గ్రామ సభలోఉపాధి హామీ కూలీలను గ్రామ స్థాయి అధికారులు ఇబ్బందులకు గురి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఉదయాన్నే వెళ్లి పని ముగించుకొని ఇండ్లకు వెళ్ళాల్సిన కూలీలను బలవంతగా సమావేశానికి హాజరు కావాలని గ్రామ స్థాయి అధికారులు హుకుం జారీ చేయడముతో కూలీలు ఇబ్బందులకు గురి అయినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు, మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

స్వంత ఖర్చులతో రోడ్డు మరమ్మతులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని మారుమూల గ్రామమైన చిక్కుడువానిపల్లె సర్పంచ్ చింతమడక కళ్యాణ్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారముతో మట్టి రోడ్డును శనివారం మరమ్మత్తు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. చిక్కుడువానిపల్లె నుండి రామోజీపేట వరకు దాదాపు 1.5 కిలోమీటర్ల దూరం రోడ్డును మరమ్మతులకు పనులు ఆరంభించారు. రాక పోకలకు ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ కళ్యాణ్ పేర్కొన్నారు.

21న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ పరీక్ష

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ,న్యూ డిల్లీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించనున్న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ ప్రవేశ పరీక్షను ఈనెల 21, 2026 ఆదివారం రోజున జగిత్యాల జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాలలో నిర్వహించనున్నారు.ఈ పరీక్ష మధ్యాహ్నం 02 గంటల నుండి సాయంత్రం 05:15 గంటల వరకు జరుగుతుంది,వికలాంగులకు మాత్రం మధ్యాహ్నం 02:00 గంటల నుండి సాయంత్రం 06:15 గంటల వరకు సమయాన్ని కేటాయించారు.జగిత్యాల జిల్లాలోని నాచుపల్లి గ్రామం, కొడిమ్యాల మండలంలోని జె ఎన్ టి యుహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు సెంటర్లు,జగిత్యాలలోని ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఒక సెంటర్ చొప్పున మొత్తం మూడు కేంద్రాలలో 807 మంది విద్యార్థులు పరీక్ష రాయబోతున్నారు.ఈ పరీక్షా నిర్వహణలో భాగంగా అవసరమైన ఏర్పాట్లపై ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి,హైదరాబాద్ వారు దృశ్య మాధ్యమ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా



సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్,అదనపు కలెక్టర్ బి.ఎస్ లత,జిల్లా విద్యాశాఖ అధికారి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, సూపరింటెండింగ్ ఇంజినీర్,జిల్లా పంచాయతీ అధికారి,జిల్లా ప్రజా సంభంధాల అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి,పోస్టల్ అధికారి, జగిత్యాల,కొడిమ్యాల మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు,ఎన్ఈఈటి సిటీ కో ఆర్డినేటర్,జవహర్ నవోదయ విద్యాలయం కోరుట్ల ప్రిన్సిపాల్ ,సంబంధిత సెంటర్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

జీవనోపాధిని దెబ్బతీసే మైనింగ్ వద్దు

-ఎంఆర్ఓకు గ్రామస్థుల విన్నపం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి గ్రామంలో గల సర్వే నంబర్ 596 బిరిల్ల గుట్టను మైనింగ్ కోసం కేటాయించడాన్ని నిరసిస్తూ గ్రామస్తులు, మహిళా సంఘాలు ఆందోళన బాట పట్టారు. గ్రామంలో ఉన్న రెండు గుట్టలలో ఇప్పటికే ఒకదానిని మోడల్ స్కూల్ నిర్మాణానికి కేటాయించగా,ప్రస్తుతం మిగిలి ఉన్న ఏకైక గుట్టను కూడా మైనింగ్ డిపార్ట్మెంట్కు కట్టబెట్టడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది.గ్రామస్థుల అంగీకారం లేకుండానే ఈ కేటాయింపులు జరగడం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ గుట్టపైనే అనేకమంది కూలీలు,పేద కుటుంబాలు తమ జీవనోపాధి కోసం ఆధారపడి ఉన్నాయని, మైనింగ్ మొదలైతే వారి ఉపాధి ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కేవలం ఆర్థిక ప్రయోజనాల కోసమే కాకుండా, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా కూడా ఈ మైనింగ్ ప్రక్రియను నిలిపివేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.గుట్టలో ఉన్న వృక్ష సంపద,పక్షుల ఆవాసాలు ధ్వంసం కావడంతో పాటు,మైనింగ్ కార్యకలాపాల వల్ల తీవ్రమైన కాలుష్యం ఏర్పడి ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.అలాగే,ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన మట్టిని సేకరించేందుకు కూడా అవకాశం లేకుండా పోతుందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో,తక్షణమే స్పందించి మైనింగ్ అనుమతులను రద్దు చేయాలని కోరుతూ గ్రామ ఉపసర్పంచ్ సిహెచ్ శేఖర్ రావు,తోకుంట్ల సుధాకర్ రావు,గురునాథం రవీందర్,కె రాజేశ్వరి, జి మోనికలతో పాటు మొత్తం 42 మంది గ్రామస్తులు ఎంఆర్ఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఇప్పటికైనా అధికారులు ప్రజాభిప్రాయాన్ని గౌరవించి, పర్యావరణాన్ని కాపాడాలని స్థానికులు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

జగిత్యాల టౌన్ పోలీసుల షీటీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, మహిళలు మరియు బాలికల భద్రత, రక్షణపై అవగాహన కల్పించేందుకు జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పీ కరుణాకర్ ఆధ్వర్యంలో షీ టీం అవగాహన కార్యక్రమం జగిత్యాల కొత్త బస్టాండ్, జగిత్యాల రైతు మార్కెట్ ప్రాంతాలలో నిర్వహించారుఈ సందర్భంగా షీ టీం సిబ్బంది మహిళలు, యువతులు, విద్యార్థినులు, ప్రజలకు మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అందుబాటులో ఉంచిన వివిధ సేవలు, చట్టపరమైన హక్కులు, అత్యవసర సహాయ నంబర్ల గురించి వివరించారు. మహిళలపై వేధింపులు, ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాగే మహిళలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100/112, షీ టీం, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930



సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.ప్రజా ప్రదేశాల్లో మహిళల భద్రతకు జగిత్యాల పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, మహిళల రక్షణ, సాధికారత కోసం ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్స్పెక్టర్ పి కరుణాకర్, ఎస్ ఐ ఎం. సుప్రియ షీ టీం సిబ్బంది, టౌన్ సిబ్బంది, స్థానిక మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ధ్యేయం

బీర్‌పూర్ ప్రభాత వార్త:జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో 'బడిబాట' కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడమే ధ్యేయంగా, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం) శ్రీ సత్యరాజు నేతృత్వంలో ఈ కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతుంది. ఎండలను సైతం లెక్కచేయని కఠోర దీక్ష ప్రస్తుతం భానుడి భగభగలకు ఎండ వేడి విపరీతంగా ఉన్నప్పటికీ, దాన్ని ఏమాత్రం లెక్కచేయకుండా ప్రధానోపాధ్యాయులు సత్యరాజు అకుంఠిత దీక్షతో పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే ధ్యేయంగా బడిపాఠ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పాఠశాల పరిధిలోని చుట్టుపక్కల గ్రామాలైన కమునూర్, మంగెల, కొల్వాయిల్లో ఉపాధ్యాయ బృందంతో కలిసి ముమ్మరంగా పర్యటించారు. విద్యార్థుల ఇండ్ల వద్దకు స్వయంగా వెళ్లి, తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరించారు.గ్రామ సభల్లో అవగాహన.. వసతులపై ప్రచారం మంగెల, కొల్వాయి గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ప్రధానోపాధ్యాయులు సత్యరాజు గారు పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజన పథకంతో పాటు పాఠశాలలో అందుబాటులో ఉన్న అధునాతన వసతుల గురించి గ్రామస్తులకు కళ్ళకు కట్టినట్లు వివరించారు. కార్పొరేట్ స్థాయికి దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్యను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఎండలను సైతం లెక్కచేయకుండా కష్టపడుతున్న హెచ్ఎం సత్యరాజు గారిని పలువురు గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.



జగిత్యాల వార్త



బ్రెయిన్ ట్యూమర్‌పై అవగాహన అవసరం

-తొందరగా గుర్తిస్తే పూర్తి నియంత్రణ సాధ్యం

- మెడికవర్ ఆసుపత్రి వైద్యుల వెల్లడి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



బ్రెయిన్ ట్యూమర్ అనేది వయస్సుతో సంబంధం లేకుండా ఎవరికైనా వచ్చే అవకాశం ఉన్న ఆరోగ్య సమస్య అని న్యూరో సర్జన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి, అనెస్థీషియా నిపుణులు డాక్టర్ వినయ్ తెలిపారు. వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డేను పురస్కరించుకొని శనివారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బ్రెయిన్ ట్యూమర్ అంటే వెంటనే క్యాన్సర్ అని భావించాల్సిన అవసరం లేదని, చాలా సందర్భాల్లో ఇది నాన్-క్యాన్సరస్ ట్యూమర్లుగా కూడా ఉండొచ్చని స్పష్టం చేశారు. ముఖ్యంగా మొదటిదశలో లక్షణాలు గుర్తించకుండా ఆలస్యంగా ఆసుపత్రికి రావడం వల్ల చికిత్స క్లిష్టమవుతుందని చెప్పారు. ప్రారంభంలోనే గుర్తిస్తే వ్యాధి నియంత్రణ మెరుగ్గా ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ఫిట్స్ (మూర్ఛలు) తరచుగా రావడం, నిరంతర తలనొప్పి, వాంతులు, తల తిరగడం, చూపు మసకబారడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సాధారణంగా ఇవి చిన్న సమస్యలుగా అనిపించినా, స్కానింగ్ ద్వారా బ్రెయిన్ ట్యూమర్‌ను గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు. అనుమానం వచ్చిన వెంటనే సిటీ లేదా ఎంఆర్ఐ స్కాన్ చేయించుకోవడం అత్యంత అవసరమని సూచించారు. బ్రెయిన్ ట్యూమర్ అనేక రకాలు ఉంటాయని వివరించారు. కొన్ని సందర్భాల్లో శస్త్రచికిత్స చేసిన తర్వాత కూడా ట్యూమర్ మళ్లీ వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. అందుకే రోగులు రెగ్యులర్ ఫాలోఅప్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. మెదడు సంబంధిత వ్యాధులకు ఇప్పుడు జిల్లా స్థాయిలో కూడా ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని, ఆధునిక ఎండోస్కోపిక్ సర్జరీల ద్వారా ప్రస్తుతం మంచి ఫలితాలు సాధిస్తున్నామని, రోగులు త్వరగా కోలుకుంటున్నారని చెప్పారు. చిన్న లక్షణాలను నిరక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదిస్తే ప్రాణాపాయం తగ్గించవచ్చని వెల్లడించారు. ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధి కోసం కృషి చేస్తాం

-రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త:

ధర్మపురి పట్టణాభివృద్ధి కోసం కృషి చేస్తామని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మున్సిపల్ పరిధిలోని పలు వార్డులను మున్సిపల్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపురి పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటామని, అలాగే గోదావరి నదిలో మురుగునీరు కలవకుండా నిర్మల పనులు చేపడం జరుగుతుందని అన్నారు. గోదావరి పుష్కరాల కోసం క్షేత్రానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని, వారికి అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం కోసం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



గ్రామసభలతో ప్రజా సమస్యలు పరిష్కారం

పచ్చదనం,పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించాలి

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

పచ్చదనం,పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించాలని,గ్రామ సభలతో ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. శనివారం కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కారమవుతాయని గ్రామస్తులకు సూచించారు.వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. పైపులైన్ల మరమ్మత్తులు, ఓ. నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి తొలగించాలన్నారు. ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకుంటూ వర్షపు నీటిని సంరక్షించాలన్నారు. పచ్చదనం, పారిశుద్ధం,



తాగునీరు, వైద్యం వంటి వంటి చిన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన గ్రామాలే జాతీయస్థాయిలో అవార్డులు సాధిస్తున్నాయని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు , వసతులను సద్వినియోగం చేసుకొని సుస్థిర అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. నిబంధనల మేరకు చెత్త నిర్వహణ చేపట్టాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్, బడిబాట గురించి వివరించారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి గ్రామస్తుల సమస్యలు పరిష్కరించాలని కార్యదర్శిని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్,ఎంఈఓ ఆనందం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామసభలతో ప్రజా సమస్యలు పరిష్కారం

గ్రామాభివృద్ధిలో పిల్లలను భాగస్వాములను చేయడమే లక్ష్యం

పాఠశాలలు, కళాశాలల్లో 'స్నేహిత' సీక్రెట్ బాక్సులు

ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి, కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

మానకొండూర్, ప్రభాతవార్త :



గ్రామాభివృద్ధిలో పిల్లల్ని భాగస్వాములు చేయడమే లక్ష్యమని టిపిసిసి ఎస్సీ సెల్ అధ్యక్షులు, రాష్ట్ర డాక్టర్ సెల్ అడ్వైజర్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్, కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్ మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చిల్డన్ పార్లమెంట్, బాల పంచాయత్ అవగాహన సదస్సు జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం పాల్గొన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ పిల్లల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందాలన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు, వారిలో నాయకత్వ వికాసానికి 'బాల పంచాయత్' ఒక అద్భుతమైన వేదిక అన్నారు. ఈ కార్యక్రమానికి పైలెట్ ప్రాజెక్టుగా మానకొండూరు మండలాన్ని ఎంపిక చేసుకోవడం జరిగిందన్నారు. పిల్లలు తమ గ్రామం, పాఠశాల, కుటుంబం, సమాజానికి సంబంధించిన సమస్యలను స్వయంగా గుర్తించి, చర్చించి పరిష్కారాలను వెతకడం అభినందనీయమని,ఇది వారిలో ఆత్మవిశ్వాసాన్ని, బాధ్యతాయుతమైన పౌరసత్వాన్ని పెంపొందిస్తుంది. ఆరోగ్యం, విద్య, బాలల రక్షణ వంటి కీలక అంశాలపై పిల్లలు తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తం చేస్తూ గ్రామాభివృద్ధిలో చురుకుగా భాగస్వాములు కావాలి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపి గౌస్ ఆలం మాట్లాడుతూ సమాజంలో మహిళలు, బాలల రక్షణకు కరీంనగర్ పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.



జిల్లాలో బాలికలను రక్షించేందుకు వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని. ఇందులో భాగంగానే కరీంనగర్‌లో 'స్నేహిత' అనే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేకంగా 'సీక్రెట్ బాక్స్' లను ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. విద్యార్థినులు తమకు ఎదురయ్యే ఎలాంటి సమస్యలనైనా, వేధింపులనైనా ఈ సీక్రెట్ బాక్సుల ద్వారా రాతపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చున్నారు. ఈ బాక్సులకు తాళాలు వేసి ఉంచుతామని, వాటి తాళంచెవులు పూర్తిగా మహిళా కానిస్టేబుళ్ల ఆధీనంలోనే ఉంటాయని స్పష్టం చేశారు. దీనివల్ల బాలికలకు పూర్తి రక్షణ లభిస్తుందన్నారు. మహిళలు, విద్యార్థినులు ఎలాంటి వేధింపులు ఎదురైనా అధైర్యపడకుండా తక్షణమే షీ టీమ్స్ సేవలను వినియోగించుకోవాలన్నారుబాధితులు నేరుగా కాకుండా మొబైల్ నంబర్ 8712670759 ద్వారా కూడా వాట్సాప్ లేదా కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను సంపూర్ణంగా గోప్యంగా ఉంచుతామని . మహిళా భద్రత విభాగం డైరెక్టర్ జనరల్ సిన్హా, ఐపీఎస్ పిలుపు మేరకు బాలలను చైతన్యవంతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఈ బాల పంచాయత్‌లు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ధనలక్ష్మి, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి పర్వీన్, ఏసీపీ విజయకుమార్, గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి వర్షిని శేఖర్ గౌడ్, ఎంపీడీవో వివి వరలక్ష్మి, ఎంఈఓ రాపల్లి శ్రీనివాస్, మానకొండూరు మండల సర్పంచ్ల పోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, మండల సర్పంచులు బుర్ర శ్రీధర్ గౌడ్, పాడల సత్యనారాయణ గౌడ్, పర్నంది కేశవ్, డాక్టర్ సల్మాన్, శ్రీనివాస్, మానకొండూర్, తిమ్మాపూర్, మహిళా పోలీస్ స్టేషన్ సిఐలు శ్రీలత, బొల్లం రమేష్ యాదవ్, పుల్లయ్య, ఎస్సైలు తిరుపతి, షీ టీమ్స్, విద్యార్థులు, వివిధ గ్రామాల మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

35 ఏళ్ల సుదీర్ఘ సేవలు అమోఘం

హోంగార్డు రాజేందర్‌కు సీపీ గౌస్ ఆలం ఘన వీడ్కోలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త;

పోలీసు శాఖలో హోంగార్డుగా 35 సంవత్సరాలుగా నిస్వార్థంగా సేవలందించిన నాగిని రాజేందర్ పదవీ విరమణ సందర్భంగా శనివారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. కరీంనగర్ సీపీ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై, రాజేందర్ ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, కమీషనరేట్ కేంద్రంలో సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వహించిన రాజేందర్ తన 35 ఏళ్ల సర్వీసులో ఎంతో అంకితభావంతో, నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. పోలీసు శాఖలో హోంగార్డుల పాత్ర కీలకమని, క్షేత్రస్థాయిలో వారు అందించే సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన రాజేందర్ శేష జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో గడవాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది సమక్షంలో రాజేందర్‌కు పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ (హోంగార్డ్స్) శ్రీధర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రవి కమిషనరేట్‌కు చెందిన ఇతర పోలీసు అధికారులు, హోంగార్డు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

శాతవాహనలో అధ్యాపక మెలకువలపై చర్చా

ఎన్ఆర్ఐ గోపాల్ టి.కె కృష్ణ



కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:శాతవాహన విశ్వవిద్యాలయంలో అంతర్గత నాణ్యత ప్రమాణాల సెల్ (ఐక్యూఏసి) ఆధ్వర్యంలో డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ కన్వీనర్ గా అధ్యాపకులకు బోధన పద్ధతులు, మెళకువలపై చర్చ కార్యక్రమం రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిందనీ ఒక ప్రకటనలో శనివారం పేర్కొన్నారు.అందులో భాగంగా అమెరికాలోని అయోవా రాష్ట్రంకు చెందిన కృష్ణ ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్ సంస్థ అధ్యక్షుడు,ఎన్ఆర్ఐ గోపాల్ టి.కె. కృష్ణ వక్తగా హాజరై మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను పెంపొందించడంలో వారికి సృజనాత్మక భావనలను కలిగించడంలో పరిశోధనలలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో అధ్యాపకుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. పరిశ్రమలకు విద్యాసంస్థలకు మధ్య బంధాన్ని ఏర్పరచడంలో, పోటీ ప్రపంచంలో అనేక సవాళ్లను ఎదుర్కొనేందుకు విద్యార్థులను మానసికంగా దృఢంగా చేయడంలో అధ్యాపకుల పాత్ర ఎంతో ఉంటుందన్నారు. అధ్యాపకులు విద్యార్థులకు మనసుపెట్టి బోధించాలని, విద్యార్థులు పరిపూర్ణత సాధించి వారి జీవితాలకు బంగారు బాటలు వేసుకుంటారని తెలిపారు. విద్యార్థులకు ఎల్లవేళలా అన్ని రకమైన సహాయ సహకారాలు అందించడమే అధ్యాపకులు చేయవలసిన ప్రథమ కర్తవ్యమని వివరించారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో ఆత్మ ధైర్యం నింపే ఆచార్యులు ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమన్నారుఈ కార్యక్రమంలో ఓఎస్డిటు వీసీ డా. హరికాంత్, కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ పద్మావతి, డాక్టర్ రమాకాంత్,డాక్టర్ మనోహర్, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ సురేష్ కుమార్, సిడిసి డీన్ డా. జాఫర్, కన్వినర్ డా. శ్రీరంగ ప్రసాద్ అకాడమిక్ సెల్ డైరెక్టర్ డా.సరసిజ,ఆచార్య సుజాత, ఆచార్య వరప్రసాద్, డా.మునవర్, పరిపాలన అధికారులు, వివిధ విభాగాల అధిపతులు,అధ్యాపకులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన నూతన ఆర్డీవో షర్మిల

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:



కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)గా శనివారం బాధ్యతలు స్వీకరించిన షర్మిల, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా పరిపాలన, రెవెన్యూ శాఖకు సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు.షర్మిల కరీంనగర్ ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెకు జిల్లా అధికారులు,సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ జన్మదిన వేడుకలు

మానకొండూర్,ప్రభాతవార్త: మానకొండూరు మండల కేంద్రంలో మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ జన్మదిన వేడుకలను ఆరెపల్లి మోహన్ యువసేన ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా యువసేన నేతలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో నాయకులు గసిగంటి సంపత్, రామగిరి రాజు, వైకుంఠం,వినోద్, వికాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు

-- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. హుజురాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారుల ఇళ్లకు శనివారం ఆయన నేరుగా వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. మండల పరిధిలోని కాట్రపల్లి, పెద్దపాపయ్యపల్లి, కందుగుల, ధర్మరాజుపల్లి, జూపాక, చెల్పూర్, రంగాపూర్, పోతిరెడ్డిపేట గ్రామాల్లో పర్యటించి, లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... ఆపద సమయంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్య తరగతి కుటుంబాలకు సీఎం ఆర్ఎఫ్ ఎంతో అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని, నియోజకవర్గ ప్రజల కోసం తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. తమకు ఆర్థిక సహాయం అందేలా చొరవ చూపినందుకు లబ్ధిదారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు గందె శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు బండ శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎడవల్లి కొండల్ రెడ్డి, ఇరుమల్ల సురేందర్ రెడ్డి, నాయకులు కేసిరెడ్డి నర్సింహారెడ్డి, కొయ్యడ కమలాకర్, ముత్యం రాజు, ప్రతాప తిరుమల్ రెడ్డి, ముక్క రమేష్, గఫర్, దయాకర్ రెడ్డి, కత్తుల రాజు, ఐలయ్య, కిరణ్, బిక్షపతి, శివ కృష్ణ, కుంట తిరుపతి రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

-- మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే ఓదార్పు



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సుంకరి బాలమ్మ కుటుంబ సభ్యులను శనివారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సందర్శించి ఓదార్చారు. మృతురాలి మరణం పట్ల తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని ఆయన ప్రకటించారు. ఈ పరామర్శలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మాజీ మండల ఉపాధ్యక్షుడు బండి రమేష్, బిఆర్ఎస్ నాయకులు కుంట తిరుపతి రెడ్డి, ఇరుమల్ల సురేందర్ రెడ్డి, కాసనగొట్టు కిరణ్, సర్పంచ్ కత్తుల రాజు, మాజీ సర్పంచ్ తొగరు బిక్షపతి, దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

పలు వార్డులలో వార్డు సభలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 1, 13, 16, 17వ వార్డులలో " ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ " లో భాగంగా వార్డు సభలను అత్యంత విజయవంతంగా నిర్వహించారు. ఈ సభలకు మున్సిపల్ చైర్పర్సన్ సుహాసిని, మున్సిపల్ కమిషనర్ బి. కిషన్ ముఖ్య అతిథులుగా హాజరై పర్యటించారు. ఇందులో భాగంగా 13వ వార్డులో స్థానిక కౌన్సిలర్ సందమల్ల పుణ్య - బాబు ఆధ్వర్యంలో జరిగిన సభలో వారు ప్రజలను ద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ... వానకాలం సీజన్ దృష్ట్యా ప్రజలందరూ పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డ్రైనేజీలలో ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలు వేయవద్దని కోరారు. ఇళ్లలో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సేకరించే బండికి అందించాలని సూచించారు. అదే విధంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన ఓటర్ల సవరణ ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండి,



తమ ఓటు హక్కును సరిచూసుకోవాలని తెలిపారు. రైతులకు మేలు జరిగేలా ఒకే రకమైన పంట కాకుండా, లాభదాయకమైన పంటల మార్పిడి విధానం వైపు రైతులు మొగ్గు చూపాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ ఏఈ నరేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, వినయ్, వార్డ్ ఆఫీసర్ నాగరాజు, జవాన్ కుమార్, మహిళా సమాఖ్య ఆర్పీ కొయ్యడ లక్ష్మి, ఆశా కార్యకర్త సరస్వతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలుగూరి సమ్మయ్య, కొయ్యడ రాకేష్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఉపేందర్, గొర్రె ఐల కుమార్, ఆయా వార్డుల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

6వ వార్డు సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ కి వినతి పత్రం అందజేత

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో నిర్వహించిన పట్టణ ప్రగతి ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ కి స్థానిక కాలనీవాసి న్యాయవాది,ఏఐఎఫ్బి పార్టీ యూత్ కన్వీనర్ గూడెపు వంశీకృష్ణ 6వ వార్డులో నెలకొన్న పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని హౌసింగ్ బోర్డ్ లోని వరద కాలువ ప్రధాన కూడళ్ల వద్ద జాలి గ్రిల్స్ ను ఏర్పాటు చేసినట్లయితే ప్లాస్టిక్ ఇతర వ్యర్థాలు వరద వృద్ధిని ఆపకుండా ఒక కాడ నిలిచిపోతాయని తగు చర్యలు తీసుకోవాలని విన్నవించారు.నూతనంగా కాలనీలో నిర్మించిన యోగ పార్క్ ను వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని దానికి ఆనుకొని ఉన్న చేతిపంపును పునరుద్ధరించాలని, ఆరో వార్డులో గల ఓపెన్ జిమ్ ను వెంటనే 2020లో నిర్మించిన పార్కులోకి మార్చి ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవడానికి చూపాలని, ఓపెన జిమ్ ను అనుకొని ఉన్న చెత్తతో నిండిన ఖాళీ స్థలాన్ని వెంటనే శుభ్రం శుభ్రం చేసి ప్రజాభిష్టం మేరకు వారి అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు చేయాలి,కాలనీలో ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లను తొలగించాలని విన్నవించారు. వినతి పత్రాన్ని పరిశీలించిన చైర్మన్ సానుకూలంగా స్పందించి కౌన్సిల్లో చర్చించి అనుకూల నిర్ణయం తీసుకుంటానని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలతా నరేష్,ఏఐఫ్బి పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ జీయా ఉల్ అలీ, మున్సిపల్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి టీచర్, బిజెపి పార్టీకి చెందిన మహమ్మద్ నసిరుద్దీన్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో 5 అంశాలకు ఏకగ్రీవ ఆమోదం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త: జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో జరిగింది. సమావేశంలో పట్టణంలోని తాగునీటి సరఫరా, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన ముందస్తు చర్యలు తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో ప్రవేశపెట్టిన 5 అంశాలను మున్సిపల్ పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. వర్షాకాలం ప్రారంభానికి ముందే అవసరమైన పనులను పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ముంతాజ్ అలీ (జావిద్), మేనేజర్ జి. రాజిరెడ్డి, ఏఈ వికాస్, జేఏవో రాజశేఖర్ రెడ్డి, టీపీఎస్ రాజ్‌కుమార్, ఆర్ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ ఐ. రమేష్‌తో పాటు వివిధ వార్డుల కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్

ప్రారంభోత్సవానికి తరలివెళ్లిన మార్కెట్ కమిటీ సభ్యులు

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో కోహెడలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి భారీ సంఖ్యలో మార్కెట్ కమిటీ ప్రతినిధులు, పాలకవర్గ సభ్యులు శనివారం బయలుదేరారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ రైతులు పండించే పండ్లకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం, నిల్వ, రవాణా, ఎగుమతి సౌకర్యాలను ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకురావడం ఈ మార్కెట్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లభించడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల విలువ పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన రంగాల అభివృద్ధికి దోహదపడేలా సుమారు రూ.500 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్న నేపథ్యంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేకంగా పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమానికి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, మార్కెట్ కమిటీ అధికారులు, రైతు ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

పట్టణ అభివృద్ధే లక్ష్యం..

వార్డులలోని సమస్యలను పరిష్కరిస్తాం.....

మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి..

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త: జమ్మికుంట మున్సిపాలిటీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వార్డ్ సభలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మెన్ మొలగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ జి. మల్లికార్జున స్వామి వార్డ్ సభల షెడ్యూల్ విడుదల చేసిన విధంగా శనివారం 4, 6, 10, 28, 29 వార్డులలో అభివృద్ధి పనులపై వార్డులలోని ప్రజలకు అవగాహన కల్పించి, వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి లు మాట్లాడుతూ వార్డులలో ఉన్న ప్రధాన సమస్యలు ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు, జల్ సంచయ్ - జల్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా రైన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు ఏర్పాటు చేయాలని అన్నారు. డ్రైన్ల పూడికతీత, శుభ్రపరిచే పనులు, రుతుపవనాల సన్నద్ధతకు ప్రణాళిక, త్రాగునీటి సరఫరా, నిర్వహణ నీటి నిల్వల నివారణ, పారిశుధ్య చర్యలు, రోడ్ల నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, నిర్వహణ, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణకు చేయవలసిన కార్యక్రమాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం నిర్వహించినట్లు వారు తెలిపారు. రానున్న వర్షాకాలం దృష్ట్య వార్డులలో పనులు చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ మహమ్మద్ ముంతాజ్ అలీ (జావిద్), ఆర్ ఐ భాస్కర్, శ్రీనివాస్ ఐ రమేష్ లతో పాటు పలు వార్డుల కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు భరోసా కల్పించడం పోలీసుల బాధ్యత

పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

సమర్థవంతంగా పనిచేసే సిబ్బందికి గుర్తింపు, ప్రోత్సాహకాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

బాధితులకు భరోసా కల్పించడం పోలీసుల బాధ్యత అని రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా స్పష్టం చేశారు. శనివారం సీపీ కార్యాలయంలో కోర్టు డ్యూటీ, కోర్టు లైజనింగ్ పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ ప్రజలు, ముఖ్యంగా బాధితులు పోలీసులను ఎంతో నమ్మకంతో ఆశ్రయిస్తారని, నేరస్తులకు శిక్ష పడేలా చేసి వారికి న్యాయం చేయాలన్నారు. కేసులు విచారణలో ఉన్నప్పుడు కేవలం కోర్టుకు హాజరుకావడం మాత్రమే కాకుండా, నిందితులకు శిక్షలు పడేలా చూడటం పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. సరైన సమయంలో సమన్లు జారీ చేయడం, అవసరమైతే నిందితుల ఆస్తులను జప్తు చేయడం వంటి ప్రక్రియలను ఆలస్యం చేయకుండా వెంటనే చేపట్టాలన్నారు.



కాంటెస్టెడ్ కేసుల్లో నిందితులు బాధితులను బెదిరించే అవకాశం ఉంటుందని, అలాంటి సందర్భాల్లో కోర్టు డ్యూటీ అధికారులు బాధితులతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచించారు. సమర్థవంతంగా పనిచేసే సిబ్బందికి తగిన గుర్తింపు, ప్రోత్సాహకాలు తప్పకుండా ఉంటాయని పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్, వర్టికల్ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్లు అనిల్ కుమార్, బాబురావు, ఎసఐ వినీత, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

నల్లా నీటిని వృధా చేయకుండా జాగ్రత్తగా వాడుకోవాలి

పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:



నల్లా నీటిని వృధా చేయకుండా జాగ్రత్తగా వాడుకోవాలని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు భూమ్ నగర్ లో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య వార్డ్ కౌన్సిలర్ ఈర్ల స్వరూప సురేందర్ తో కలిసి పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న ఇంటి యజమానులు మున్సిపల్ నిబంధనల ప్రకారం సెట్ బ్యాక్ తప్పనిసరిగా పాటించాలన్నారు. వార్డులో కొన్నిచోట్ల నల్లా నీరు వృధాగా పోవడంతో ఇంటి యాజమానులకు నీటి వినియోగం గురించి వివరించి, అట్టి నల్లాలను మున్సిపల్ సిబ్బంది చేత తాత్కాలికంగా నిలిపివేయించామని తెలిపారు. భూమ్ నగర్ లో డ్రైనేజీ సమస్య ఉన్న చోట త్వరలోనే జేసీబీ సహాయంతో కచ్చా డ్రైనేజ్ తవ్విస్తామని, స్వచ్ఛ పెద్దపల్లి మున్సిపాలిటీ తయారికి కాలనీవాసులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ అశ్విత, సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, జవాన్ జయరాజ్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది శంకర్, భూమేష్, ఎలక్ట్రీషియన్ నరేష్, వాటర్ సప్లై సిబ్బంది సంపత్, మున్సిపల్ సిబ్బంది, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై విస్తృత చర్చ

అభివృద్ధి-పరిశుభ్రతే వార్డు సభల ప్రధాన అజెండా

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక (99 డేస్ యాక్షన్ ప్లాన్)లో భాగంగా శనివారం స్థానిక యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో 9, 10, 11, 12వ వార్డుల వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధితో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల సహకారంతో కార్యాచరణ ప్రణాళికను విజయవంతం చేస్తామని తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నాలాల పూడికతీత, తడి-పొడి చెత్త వేరు చేయడం, హానికర చెత్త నిర్వహణ, ఇంకుడు గుంతల ఏర్పాటు, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు, తాగునీటి నాణ్యత పరీక్షలు, వనమహోత్సవం ద్వారా మొక్కల నాటకం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పలు వార్డుల్లో చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాలను వెల్లడించారు. ఓటర్ల జాబితా సవరణ కొనసాగుతున్నందున ప్రతి ఒక్కరూ తమ ఓట్ల మ్యాపింగ్ పూర్తి చేసుకోవాలని తహశీల్దార్ సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు





పోల్ షిఫ్టింగ్, ట్రాన్స్‌ఫార్మర్ మార్పిడి, లూజ్ లైన్ల తొలగింపు తదితర అంశాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ రమేష్, తహశీల్దార్ బషీరుద్దీన్, కౌన్సిలర్లు తొర్రికొండ ప్రభాకర్, ఊట్ల వరప్రదీప్, కల్వల శంకరమ్మ, అమిరిశెట్టి శ్రావణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త



కేతి బచావో అభియాన్‌పై రైతులకు అవగాహన

మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలంలోని కుమ్మరికుంట,బాలరాజుపల్లి,వడ్కపుర్ గ్రామాలలో కేతి బచావో అభియాన్ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష నిర్వహించారు.ఈ సందర్భంగా ఏవో ప్రత్యూష మాట్లాడుతూ నేల సంరక్షణ మీద రసాయన ఎరువులు,పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలని భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.ప్రస్తుత వర్షభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఎల్ నీనో ప్రభావం వల్ల రైతులు నష్టపోకుండా వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీరు అవసరమయ్యే పంటలు అయిన కంది,పెసరు,మినుములు, నువ్వులు వేసుకోవాలని తప్పనిసరిగా వరి వేసుకోదలుచుకున్నా రైతులు సల్పకాలిక రకాలు అయినా ఆర్ ఎన్ ఆర్ 15048, కేఎన్ఎమ్ 1638, జెజిఎల్ 1798 ఏంచుకోవాలని సూచించారు.రైతులు వరి కోసిన తర్వాత పంట అవశేషాలను కాల్చడం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా పర్యావరణ గాలి కాలుష్యంతో పాటు అస్తి నష్టం ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది.కావున నేలలో రైతులు పచ్చి రొట్టె ఏరువులైన జీలుగా వేసుకొని నెలలో కలియ దున్నడం వల్ల నేల సారవంతం అవుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు, పాలక వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు యూత్ సభ్యులకు క్రికెట్ కిట్ పంపిణీ

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో మున్నూరు కాపు సంఘము యూత్ సభ్యులు క్రికెట్ కిట్ కావాలని,గ్రామ యువ నాయకుడు కల్లేపెల్లి నవీన్ కుమార్ ను కోరగా వెంటనే స్పందించి,గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్,ఉప సర్పంచ్ జెల్ల కనుకయ్య ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ వారికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘము యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పంట మార్పిడితో అధిక లాభాలు :ఏవో సంధ్య

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

వంట మార్పిడితో అధిక లాభాలు ఉంటాయని మండల వ్యవసాయ అధికారి సంధ్య రైతులకు సూచించారు ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికా కార్యక్రమం లో భాగంగా జాఫర్ ఖాన్ పేట గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం సర్పంచ్ యాదగిరి జ్యోత్స్న శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభ లో ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్నినో ప్రభావలు, ఆరుతడి పంటలు, బడిబాట, కరెంటు లూప్ లైన్స్, విరిగినలేదా వంగిన కరెంటు పోల్స్, మిషన్ బగిరథ వాటర్ స్టోరేజ్ కనెక్షన్, సదా బైనామాలు, కొత్త పెన్షన్, ఇందిరమ్మ ఇల్లులు పై వాటి గురించి గ్రామ ప్రజలకు తెలియజేశారు.. ఈ కార్యక్రమం లో సెక్రటరీ శంకర్, ఉపసర్పంచ్ శ్రావణి శ్రవణ్, వార్డుమెంబెర్స్ చిన్న, ఆనంద్, సుగుణ, భార్గవి, రాజకుమార్, అజయ్ మరియు మండల అగ్రికల్చర్ సంకీర్తన ఏ ఈ రాము , విద్యుత్ ఏ ఎల్ ఎం రాకేష్,ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ ప్రకాష్ రావు, జిపిఒ రజిత, యువకులు, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు....



ముగ్గురు విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు ఎంపిక

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

2026 సంవత్సరానికి నిర్వహించిన నేషనల్ మీన్స్‌కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షలో మండ లానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం హర్షనీయమని మండల విద్యాధికారి సిరిమల మహేష్ అన్నారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులు. జె. సాయి కృతిక మల్యాల. ఆర్. వెన్నెల జడ్పీహెచ్ఎస్ పెగడపల్లి యు. హర్షిత జడ్పీహెచ్ఎస్ కూనారం ఎంపికైన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ప్రధానోపా ధ్యాయులు ఉపాధ్యా యులకు అభినందనలు తెలియజేశారుభవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు



కుల సంఘం భవనాలకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలంలోని ఓబులాపూర్ లో రజక, మాల కుల సంఘాల భవన నిర్మాణాలకు గాను రూ, 5 లక్షల చొప్పున చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంజూరు చేశారని, ఈ మేరకు ప్రొసీడింగ్ పత్రాలను శనివారం అందజేసినట్లు ఓబులాపూర్ గ్రామ సర్పంచ్ గ్యాతం కుమార్ తెలిపారు, కాగా భవన నిర్మాణాలకు అడగగానే మంజూరు చేసినందుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు సర్పంచ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు, ఉప సర్పంచ్ మల్లేశం తోపాటు రాకేష్, మహేష్, రజిత, రాజు, రాధా, తిరుపతి, జల, రమేష్ గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహారెడ్డి పాల్గొన్నారు

భజనబృంధానికి ప్రశంసాపత్రం

చొప్పదండి, ప్రభాతవార్త:



కరీంనగర్ లోని కళాభారతి లో నిర్వహించబడిన సకల కలల సాంస్క్ృతిక సంఘం ప్రవీణ్ సల్వాజి ఆధ్వర్యంలో జరిగిన మహిళ భజన కార్యక్రమంలో పాల్గొన్న జ్ఞాన సరస్వతి భజన బృందం చొప్పదండి కి ధ్రువీకరణ పత్రములు చొప్పదండి పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్ లు సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన సరస్వతి దేవాలయ విద్యాలయ కమిటీ సభ్యులు లక్ష్మారెడ్డి ఆనందరెడ్డి పురోహితులు నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి భజన బృందం సభ్యులు చైర్మన్ సరిత గారిని ఘనంగా సన్మానించారు. ఆలయ పూజారి సరితా దంపతులను ఆశీర్వదించారు భజన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులను ఆశీర్వదిస్తూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో జ్ఞాన సరస్వతి నాయకులు దండే రమాదేవి రవీందర్, గుర్రం జయప్రద, గుర్రం విజయలక్ష్మి, మంద విజయ, భీమనాథుని విజయలక్ష్మి, పెంచికల రమా, చీకట్ల లచ్చయ్య, కొమ్ముల సుజాత, గుర్రం పద్మ, గుర్రం అరుణ, మల్లేశ్వరి, తిరుమల, మాధవి, నీరజ, గంగ, సరళ, రమా, శ్రీలక్ష్మి, రాజమణి, కవిత, విజయలక్ష్మి, పద్మ, శ్రీలత, జనని దేవి పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు

ఉచిత రక్తదానం చేసిన చొప్పదండి చైర్ పర్సన్ సరిత

చొప్పదండి, ప్రభాతవార్త:

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోచొప్పదండి చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం పలువురు నేతలు ఉచిత రక్తదానం చేశారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన పురస్కరించుకొని చైర్ పర్సన్ సరిత ప్రత్యేకంగా ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా శిబిరంలో చైర్పర్సన్ సరిగా స్వయంగా రక్తదానం చేశారు. చైర్పర్సన్ తో పాటు పలువురు ప్రతినిధులు, నాయకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు అడగకుండానే అన్నీ తానై ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజా బంధువు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. పలువురు పట్టణ ప్రజలతోపాటు, నాయకులు పాల్గొన్నారు.



ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పించి ప్రభుత్వ బడులను కాపాడండి

సర్పంచ్ కాసు వేణుగోపాల్ రాజు

చొప్పదండి,ప్రభాతవార్త:



కోనేరుపల్లి గ్రామంలో శనివారం ప్రొ. జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల రాజు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పన తో పాటు రుచికరమైన పౌష్టిక ఆహారం, నాణ్యత గల ఉపాధ్యాలు, ఉచితంగా పుస్తకాలు,స్కూల్ యూనిఫామ్, షూస్, ఆహ్లాద కరమైన మైదానం వంటి సదుపాయాలు కల్పిస్తుందని కావున తల్లితండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలలను కాపాడుకోవాలని తెలిపినారు. ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ తో కలసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించడానికి ఇంటింటి ప్రచారం చేసి విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సభ ప్రత్యేక అధికారి ఐకెపి ఎ పి ఎం కే. వాణిశ్రీ, వార్డు సభ్యులు కనకట్ల నరేష్, కనకట్ల నరేందర్, హార్టికల్చర్ ఎల్ ఎం స్వాతి, ఎ ఇ ఇ నరేష్ యాదవ్, ఐకెపి సీసీ పర్వరాములు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

వర్షాకాలం లో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

చొప్పదండి,ప్రభాతవార్త:



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ముగింపు ప్రత్యేక గ్రామ సభ శనివారం పంచాయతీ ఆవరణ లో జరిగింది. ఈ సమావేశంలో కార్యాచరణ, సమాచార వ్యాప్తి ప్రణాళికలు వర్షాకాల సన్నద్ధత, సురక్షిత తాగునీరు, ఘన వ్యర్థాల నిర్వహణ, జలసంరక్షణ మన సంరక్షణ, మొక్కల పెంపకం వన మహోత్సవం, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, వరద నిర్వహణ భద్రత తో పాటు పలు అంశాలపై గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల రాజు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించి చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సభ ప్రత్యేక అధికారిగా ఐకెపి ఎ పి ఎం కె. వాణిశ్రీ, వార్డు సభ్యులు కనకట్ల నరేష్, పోతిరెడ్డి ప్రాంచిస్ రెడ్డి, కనకట్ల నరేందర్, ఇరిగేషన్ ఎ ఇ ఎ. నరేష్ యాదవ్, హార్టికల్చర్ స్వాతి, సబ్ ఇంజినీర్ జి శంకర్, పంచాయతీ కార్యదర్శి త్రిదండపాణి శ్రీనివాస్, ప్రధానోపా ధ్యాయులు వేణు గోపాల్, ఎ ఎల్ వెంకట రమణ, పర్వరాములు ఐకెపి సి సి, ఎ డబ్ల్యు శౌరి, వి ఒ ఎ నీలిమ, ఆశ వర్కర్ పద్మ, ఎఫ్ ఎ మొగిలి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

మల్యాల/ ప్రభాతవార్త



కొండగట్టులోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులు శ్రీ స్వామివారి నీ దర్శించుకున్నారు. తెల్లవారుజాము నుండే భక్తులు కోనేరు లో పుణ్యస్నానాలు ఆచరించి అనంతరం స్వామివారిని దర్శించు కునేందుకు బారులు తీరారు, ఈ సందర్భంగా తమ ఇలవేల్పు దేవుడు అంజన్నకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం క్షేత్రపాలకుడైన శ్రీ బేతలస్వామి ఆలయంలో కూడా శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయానికి సుమారు 20 వేల మంది భక్తులు విచ్చేసినట్లు అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు.ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి భక్తులకు ఏ లాంటి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షించారు. ఏఈఓ హరిహరాత్మ్, సూపరింటెండెంట్లు చంద్రశేఖర్, సునీల్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్నను దర్శించుకున్న కరీంనగర్ కలెక్టర్

మల్యాల /ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులోని శ్రీ ఆంజనేయ స్వామి వారిని శనివారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ అధికారులు అర్చకులు ఆలయ సాంప్రదాయ ప్రకారం కలెక్టర్కు స్వాగతం పలికి అనంతరం శ్రీ స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ స్థానాచారి కపిందర్, ఉప ప్రధానార్చకులు చిరంజీవి వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించి శ్రీ స్వామివారి శేష వస్త్రంతో తీర్థ ప్రసాదలను అందజేశారు, కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్, చెక్కిళ్ల అశోక్, పోలీస్ అవుట్ పోస్ట్ ఏఎస్ఐ రమణారెడ్డి పాల్గొన్నారు,

జె ఈ ఈ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థి

అభినందించిన ఎమ్మెల్యే మేడిపల్లి

చొప్పదండి,ప్రభాతవార్త:



ప్రతిష్టాత్మక మైన జె ఈ ఈ అడ్వాన్స్ లో విద్యా ఫౌండేషన్ విద్యార్థి బొల్లం సాయి దీక్షిత్ ప్రతిభ ను కనబరచడం తో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందించి సన్మానించారు. పట్టణానికి చెందిన బొల్లం సాయి దీక్షిత్ జె ఈ ఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఆల్ ఇండియా సి ఆర్ ఎల్ ర్యాంకు 2255 రాగా, ఒ బి సి ర్యాంకు 419 సాధించాడు. అలాగే జె ఈ ఈ మెయిన్స్ ఫలితాల్లో ఆల్ ఇండియా 6785 ర్యాంక్, ఒ బి సి 1518 ర్యాంకు సాధించాడు. అలాగే ఎప్ సెట్ లో స్టేట్ 195వ ర్యాంకు సాధించి మండలానికి గర్వంగా నిలిచాడు. సాయి దీక్షిత్ జీవితం లో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విద్యా ఫౌండేషన్ చైర్మన్ పచ్చునూరి తిరుపతి, డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ ఎంపీపి ఒల్లాల కృష్ణహరి, మాజీ ఎంపీటీసీ ఎలిగేటి తిరుపతి, ఫౌండేషన్ సభ్యులు పైడ మహేష్, మామిడి రాజేష్ పవార్, వల్లల జగన్, సామల వెంకటేష్, బొద్దుల వెంకటేష్, మహేషుని మల్లేశం, దాసరి మునీందర్, సిరిపురం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలం తాటి పెళ్లి గ్రామ మాజీ సర్పంచ్ దొంగ బాపురెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా, శనివారం ఆయన కుమారుడు పూర్ణచందర్ రెడ్డి కుటుంబ సభ్యులను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ పరామర్శించి సంత్వాప తెలిపారు, కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జనగాం శ్రీనివాస్, సాగర రావు, తిరుపతి రెడ్డి బెజ్జంకి చిన్న దుర్గయ్య కరుణాకర్ రెడ్డి శేఖర్ దశరథం అరుణ్ చందు తాటిపాముల రాజేందర్ రవి సలీం నాగరాజు పాల్గొన్నారు,

అందరికి ఆత్మరక్షణ విద్య శిక్షణ అవసరం

- వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ, ప్రభాతవార్త:





ఆపదలో తమను తాము కాపాడుకునేందుకు అందరికి ఆత్మరక్షణ విద్య శిక్షణ అవసరమని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. శనివారం వేములవాడలోని మహా లింగేశ్వర గార్డెన్‌లో ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో చీఫ్ ఎగ్జామినర్ సీనియర్ మాస్టర్ అబ్దుల్ మన్నన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వేసవి శిక్షణ పూర్తి చేసుకొని తదువరి స్థాయికి అర్హత సాధించిన విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం, ధైర్య సాహసాలను పెంపొందిస్తాయని తెలిపారు. తదువరి బెల్ట్ స్థాయికి చేరుకున్న విద్యార్థులు భవిష్యత్‌లో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రతిభ కనబరచి వేములవాడకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అవధూత రజనీకాంత్, కో ఆప్షన్ సభ్యులు పీర్ మహమ్మద్, సిపిఐ పార్టీ నాయకులు గుంటి వేణు, కరాటే శిక్షకులు లోలోపు రాజు, దండుగుల శంకర్, పి.భాస్కర్, బి.శ్యామ్ కుమార్, విద్యార్థులు, తల్లిదండ్రులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన గ్రామసభలు

చందుర్తి / ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు వేములవాడ ఆర్డిఓ కుమారి అన్నారు, చందుర్తి మండలం లో నర్సింగాపూర్ గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సమస్యలను గుర్తించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించేందుకే ఈ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, వివిధ శాఖల అధికారులు వారి ప్రగతి నివేదికలను గ్రామసభలో వినిపించారు, అలాగే చందుర్తి, మల్యాల, మర్రిగడ్డ,మూడపల్లి గ్రామాలలో కూడా గ్రామసభను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ భూపతి, ఎంపీడీవో రాధ హాజరయ్యారు, ప్రజా పాలన గ్రామసభ ఉద్దేశాలను వివరించారు, అనంతరం ప్రతిజ్ఞ చేయించారు,



ముఖ్యంగా అటవీశాఖ అధికారులు పాముల రక్షణకై సర్పో రక్షితి రక్షిత కార్యక్రమంలో భాగంగా గ్రామసభలలో వివిధ రకాల పాములను ప్రదర్శించారు, సర్పాలను కాపాడాలని కోరారు, ఈ కార్యక్రమంలో సిఐ రవీందర్. మండల విద్యాధికారి వినయ్ కుమార్ సర్పంచులు పులి సత్యం గౌడ్, చిలుక మల్లేశ్వరి, మందాల అబ్రహం, మరాటి మల్లిక్, దూది మనిషా శ్రీనివాసరెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

యువజన సంఘానికి నిధుల మంజూరు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



యువజన సంఘానికి నిధులు మంజూరైనట్లు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నాయన ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శనివారం కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో ఎస్సీ యువజన సంఘం నిర్మాణానికి రూ. 2 లక్షల నిధులు మంజూరయ్యయి. నిధుల మంజూరుకు కృషిచేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రభాకర్ రెడ్డి తో పాటు యువజన సంఘ సభ్యులు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రొసిడింగ్ పత్రాన్ని సంఘ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సంఘ సభ్యులు ఉన్నారు.

మృగశిర కార్తి సందర్భంగా శ్వాసకోశ వ్యాధులకు ఉచిత ఆయుర్వేద ఔషధ పంపిణీ

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త: మృగశిర కార్తి సందర్భంగా శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు ఉచితంగా మృగశిర ఆయుర్వేద ఔషధం పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమం జూన్ 8వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుంచి జగిత్యాల పట్టణంలోని సూర్యనగర్‌లో, చింతకుంట చెరువు సమీపంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో నిర్వహించబడుతుందని వెల్లడించారు. గత 15 సంవత్సరాలుగా నిరంతరాయంగా ఈ ఆయుర్వేద ఔషధాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఔషధం సేవించడం ద్వారా జలుబు, దగ్గు, ఆస్తమా, ఈసినోఫిలియా తదితర శ్వాసకోశ మరియు అలర్జీ సంబంధిత సమస్యలకు ఉపశమనం కలుగుతుందని ఆయుర్వేద శాస్త్రం పేర్కొంటోందన్నారు.జగిత్యాల పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్ కోరారు.

ఆయిల్ పామ్ తోటలలో అంతర్ పంటలతో అధిక ఆదాయం

జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమశాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్

పెద్దబొంకూరు గ్రామంలో రైతు రాజేశం తోట క్షేత్ర స్థాయి పరిశీలన

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

ఆయిల్ పామ్ తోటలలో అంతర్ పంటలతో అధిక ఆదాయం పొందవచ్చని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమశాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ తెలిపారు. శనివారం పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూరు గ్రామంలో రైతు రాజేశం ఆయిల్ పామ్ తోటను జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమశాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ తోటలో అంతర్ పంటగా తక్కువ వ్యయంతో వెదురు బొంగులను ఉపయోగించి బీరకాయ, కాకరకాయ, సొరకాయ వంటి కూరగాయల పంటలను విజయవంతంగా సాగు చేస్తూ అధిక ఆదాయాన్ని పొందుతున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం గడ్డం శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఎల్ నినో వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగు చేయకుండా కూరగాయలు, ఆయిల్ పామ్ తో పంట మార్పిడి చేసుకొని అధిక ఆదాయం పొందాలని కోరారు. ఆయిల్ పామ్ తోటలలో ప్రారంభ సంవత్సరాల్లో అంతర్ పంటల సాగు ద్వారా అదనపు ఆదాయం లభిస్తుందని, భూమి సద్వినియోగం కావడంతో పాటు రైతులకు నిరంతర నగదు ప్రవాహం లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక ఉద్యాన అధికారి సుంకం మహేష్, ఉద్యాన విస్తరణ అధికారి బొడుకల రాము, గ్రామ రైతులు పాల్గొన్నారు.



వేములవాడ వార్త

డిజిటల్ గ్రామంగా వెంకటంపల్లి

ప్రజలకు సేవలు ఇక ఒక్క క్లిక్ దూరంలో..

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలంలోని వెంకటంపల్లి గ్రామం డిజిటలైజేషన్ దిశగా మరో కీలక అడుగు వేసింది. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం నిర్వహించిన గ్రామసభ అనంతరం గ్రామానికి ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్‌ను అధికారులు, ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు.గ్రామ సర్పంచ్ ఆవునూరి లక్ష్మి న్నిన్న నర్సయ్య ఆధ్వర్యంలో రూపొందించిన ఈ వెబ్‌సైట్ ద్వారా గ్రామ చరిత్ర, అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గ్రామ ప్రజలకు అవసరమైన ధృవపత్రాలు మరియు సేవలకు సంబంధించిన సమాచారం ఒకే వేదికపై అందుబాటులోకి రానుంది. అలాగే యువతకు ఉపాధి, విద్యా అవకాశాలు, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల తాజా పథకాల వివరాలు కూడా ఇందులో పొందుపరిచారు.ఎన్నికల సమయంలో గ్రామాన్ని డిజిటల్ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఈ వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకురావడం గ్రామాభివృద్ధి, పారదర్శక పాలనకు నిదర్శనంగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా అవసరమైన సమాచారాన్ని సులభంగా పొందేందుకు ఈ వెబ్‌సైట్ ఉపయోగపడనుంది. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ ఎంపీడీవో కె. శ్రీనివాస్, ఎమ్మార్వో అబూబాకర్, ఎస్సై వెంకటరాజం , ఐసీడీఎస్ సూపర్వైజర్ సరిత, వ్యవసాయ శాఖ ఏవో వినీతారెడ్డి, మండల ఎంఈఓ కిషన్, ఉపసర్పంచ్ వెలిచాల మల్లేశం, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ ఆవునూరి వెంకటేష్, మండల ఆర్ఐ బాలు, మండల ఈసీ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ కనకరాజు, విద్యుత్ శాఖ సిబ్బంది, మహిళా సంఘాల నాయకులు, సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



గ్రామంలో తాగునీటి ఎద్దడి తరిత్రంతో వెంటనే నివారణ చర్యలు చేపట్టామని సర్పంచ్ జిన్న అనుష అనిల్ తెలిపారు. శనివారం మండలంలోని పల్లిమక్త గ్రామంలోని 7వ వార్డులో బోర్, మోటారు కాలిపోయి, తాగు నీటి సమస్య తలెత్తిందన్నారు. వెంటనే నూతన బోర్ మోటార్ బిగింపు చేపట్టి, తాగునీటి సమస్యను పరిష్కరించమన్నారు. ఆమె వెంట ఉపసర్పంచ్ వాసంపెల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు రేగుల పద్మ, జాగిరి ఆనందం,ఛిద్రవేణి నరేష్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

జిల్లా వెనుకబడిన తరగుతుల సంక్షేమ అధికారికి శుభాకాంక్షలు తెలిపిన టిఎన్జీవోలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిగా ఇటీవలే బదిలీ పై విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన శ్రీ కాల్వ జైరాజ్ ని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి, ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎండి.వకీల్ , ఉద్యోగులు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా నాయకులు మహమూద్, సాహెద్ బాబు, రవీందర్, రాజేందర్, రాజేశం, సుగుణాకర్, ప్రమోద్, శైలజ, శ్రావణి, ఇంద్రజ, విజయలక్ష్మి, రమ్య, రాజేశ్వర్, దినేష్, గౌసోద్దీన్, నారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

సింగరేణి పరిరక్షణ సదస్సుకు విజయవంతం చేయండి

కార్మికులను చైతన్యపరచిన టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి పరిరక్షణ కోసం కార్మికుల ప్రయోజనాలు హక్కుల సాధన ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు తదితర అంశాలపై తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం గోదావరిఖనిలో జరిగే భారీ సదస్సును నిర్వహించనున్నట్లు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య పేర్కొన్నారు. శనివారం అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్. గని వద్ద కార్మికులను కలుసుకొని తెలంగాణ అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని సింగరేణి స్థితిగతులను, కంపెనీలో జరుగుతున్న అవకతవకలు, కుంభకోణాలను వివరించి కార్మికులను చైతన్యపరిచే సింగరేణి పరిరక్షణ సదస్సును నిర్వహించనున్నట్లు వివరించారు. ఇటీవల కాలంలో సింగరేణి కంపెనీ మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలను నిర్వహించి సింగరేణి కంపెనీ గడ్డు పరిస్థితిల్లో ఉందని పేర్కొన్న విషయాన్ని కార్మికులకు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ రెండున్నర సంవత్సరాలలోనే సింగరేణిలో అనేక అవకతవకలు పెద్ద ఎత్తున అవినీతికి సంబంధించిన వ్యవహారాలు జరగడంతో కంపెనీ ప్రతిష్ట దిగజారుతున్నదన్నారు. ఎన్నికలకు ముందు కార్మికులకు అనేక హామీలు ఇచ్చిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలైన ఏఐటియుసి ఐ ఎన్టియుసి తమ పదవీకాలం పూర్తవుతున్న ఒక్క హామీని సైతం నెరవేర్చలేక కార్మికులను దగా



చేశాయని వివరించారు. కెసిఆర్ కారుణ్య నియామకాల పేరుతో 15000 మందికి పైగా తండ్రి కొడుకుల ఉద్యోగాలను ఇవ్వగా వాటిలో సైతం విజిలెన్స్ కమిషన్ ద్వారా విచారణ చేస్తామని ప్రభుత్వ పెద్దలు పేర్కొనడం అత్యంత దారుణమని ఇది కార్మికులను భయపెట్టడమేనని విమర్శించారు. గైర్హాజరు కార్మికులను పూర్తి ఉద్యోగంలో నుండి తీసివేయడానికి యాజమాన్యం సిద్ధమవుతుందని ఇలాంటి పరిస్థితుల్లో కార్మికులంతా సంఘటితంగా చైతన్య వంతం అవడం ద్వారానే మన అస్తిత్వాన్ని కాపాడుకోగలమని వివరించారు. కేవలం సింగరేణి సంస్థ లో జరుగుతున్న పరిణామాలు అవకతవకలు కార్మికులకు జరుగుతున్న నష్టం కంపెనీ భవిష్యత్తు లాంటి అంశాలపై జరిగే అతి ముఖ్యమైన సదస్సుకు పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ వివి గౌడ్ ,సెంట్రల్ కమిటీ నాయకులు గట్టు శ్రీనివాస్ , పాశం శ్రీనివాస్ రెడ్డి,ఓర్ మెన్ తేజ ,ఇతర పిట్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ పరిధిలోని ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ తెలిపారు. శనివారంమున్సిపల్ పరిధి లోని 6, 7, 8, 9 వార్డుల వార్డు సభలను చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సంభావించి అవకాశం ఉంటాయని ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలని భవిష్యత్తులో రక్షి తమైన పర్యావరణం కోసం మొక్కలను నాటాలని అన్నారు. అదేవిధంగా త్రాగునీటి నిర్వహణ రోడ్లు వీధి దీపాల సంరక్షణ ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు ప్రజల కోసం నాగులమ్మ దేవాలయం వద్ద, అలాగే 7, 8, 9వ వార్డుల ప్రజల కోసం రావుల చెరువు కట్ట హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో వార్డు సభలను నిర్వహించారు. వార్డు ప్రజలకు ఘన వ్యర్థాల (చెత్త) నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ చెత్త ప్రత్యేక జాగ్రత్త చెత్తను నాలుగు వర్గాలుగా వేరు చేసి మున్సిపల్ సానిటేషన్ సిబ్బందికి అందజేయాలని సూచించారు.అనంతరం వార్డు ప్రజల సమస్యలను తెలుసుకొని వారి నుండి దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, స్థానిక కౌన్సిలర్లు పోతరబోయిన శ్రీలత క్రాంతి జంబోజు శ్రీమతి,లైశెట్టి రజిత,మారుపాక నిహారిక , నూకల కమల్,ఎల్లేంకి వంశీధర్ మంథని తహశీల్దార్ అరిఫొద్దిన్ , ఎంఎల్హెచ్పి శంకరమ్మ , మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

గ్రామ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

బిట్టుపల్లి సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్

మంథని రూరల్ ప్రభాతవార్త:

గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యమని బిట్టుపల్లి సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ అన్నారు. గ్రామంలో నెలకొన్న నీటి ఎద్దడి సమస్యను గుర్తించి, శనివారం బోరుకు కొత్త మోటార్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. గ్రామ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సర్పంచ్ వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. కొత్త మోటార్ ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరా మరింత మెరుగుపడనుంది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం తమ బాధ్యత అని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ



అందుబాటులో ఉంటామని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ ధ్యేయమని పేర్కొన్నారు.కొత్త మోటార్ ప్రారంభం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పోగుల సాగర్ వేల్పుల శ్రీనివాస్ ఏదండ్ల కుమార్ తోట్ల రవీందర్ చిలివేరి సందీప్, కాసు రాజు, కాసు రవితేజ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతోనే గ్రామాల ప్రగతి

మైదంబండ గ్రామ సర్పంచ్ బియ్యాని శివకుమార్



ముత్తారం, ప్రభాతవార్త: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతోనే గ్రామాల ప్రగతి సాధ్యమవుతుందని మైదంబండ గ్రామ సర్పంచ్ బియ్యాని శివకుమార్ తెలిపారు. శనివారం ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సర్పంచ్ బియ్యాని శివకుమార్ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సభకు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ బియ్యాని శివకుమార్ మాట్లాడుతూ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేకంగా సి ఎస్ ఆర్ నిధుల కింద గ్రామానికి రూ. 15 లక్షల విలువైన సిసి రోడ్లు, రూ. 13 లక్షలతో చిల్డ్రన్స్ పార్కు మంజూరయ్యాయని తెలిపారు. మహిళల కోసం రూ. 10 లక్షలతో నూతన మహిళా సంఘం భవన నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. స్మశాన వాటికకు నీటి సదుపాయం, ఎస్సీ కాలనీలో బోర్ బావికి నూతన మోటార్ బిగింపు, సర్వారం వైకుంఠ ధామానికి గ్రావెల్ రోడ్డు, పాత బస్ స్టాప్ ఆధునీకరణ పనులు వేగంగా సాగుతున్నాయని వివరించారు. గ్రామ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిట్టల రామస్వామి, వార్డు సభ్యులు బియ్యాని పద్మరాజుబాబు, రేకుంటల దివ్యారాణిరాజు, పందుల పద్మభాస్కర్, కలవేన నావలోక శంకర్, బియ్యాని నరేష్, పెద్దమ్మల గట్టు స్వామి, దార శంకర్, గసికంటి సాగర్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మంథని వార్త

కష్టపడి చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్

-ప్రిన్సిపాల్ జి. శ్రీధర్ -విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త:



కష్టపడి చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ప్రిన్సిపాల్ జి. శ్రీధర్ అన్నారు. ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ విద్యా సంవత్స రానికి ప్రవేశం పొందిన విద్యార్థు లకు ప్రిన్సిపాల్ శనివారం పుస్తకా లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశాలు కొనసాగుతున్నాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చక్కగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి ఎల్ ఎన్ రావు, రాజేశం, లింగమూర్తి, సంపత్, చంద్రమోళి, బన్సీలాల్, జయ, పూర్ణచందర్, శ్రీనివాస్, జెరూషా, రుక్మా, శివదాస్, వి కె రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ అశోక్ పాల్గొన్నారు.

జీవ వైవిధ్య పరిరక్షణతోనే ప్రకృతి సమతుల్యత సాధ్యం

మంథని అటవీ రేంజ్ అధికారి ఎం.వినయ్ నాయక్

గ్రామస్తులు యువతకు బర్డ్ వాచింగ్, ట్రెక్కింగ్ ద్వారా అవగాహన

ముత్తారం, ప్రభాతవార్త:



జీవ వైవిధ్య పరిరక్షణతోనే ప్రకృతి సమతుల్యత సాధ్యం అని మంథని అటవీ రేంజ్ అధికారి ఎం. వినయ్ నాయక్ స్పష్టం చేశారు. శనివారం ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామ పరిధిలో మైదంబండ బీట్, బేగంపేట సెక్షన్‌లో ఉన్న పారుపల్లి పెద్ద చెరువు వద్ద ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా 'బర్డ్ వాక్స్ అండ్ వైల్డ్ లైఫ్ అవేర్‌నెస' కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంథని అటవీ రేంజ్ అధికారి ఎం. వినయ్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో పక్షులు, వన్యప్రాణులు కీలక పాత్ర పోషిస్తాయని, జీవ వైవిధ్య పరిరక్షణ ద్వారానే భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. గ్రామస్తులు, యువతకు అడవుల్లో నివసించే వివిధ రకాల పక్షులు, వన్యప్రాణుల ప్రాధాన్యతపై వివరిస్తూ బర్డ్ వాచింగ్, ట్రెక్కింగ్ నిర్వహించారు. అడవులు, చెరువులు, సహజ వనరుల సంరక్షణకు గ్రామీణ ప్రాంత ప్రజలు, యువత ముందుకు రావాలని పారుపల్లి గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి జె. తిరుపతి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎస్.కే. నహీదా పర్వీన్, ఎస్.డి. రహమతుల్లా, ఎం. అమీరుద్దీన్, ఫారెస్ట్ బీట్ అధికారులు ఎస్. మేఘరాజ్, టి. రామ్‌సింగ్, ఎ. మాధురి, పి. రంజిత, బయాలజిస్ట్ చంద్రకాంత్, పారుపల్లి గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్, పోతారం, పారుపల్లి గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, యువతతో పాటు మొత్తం 48 మంది పాల్గొన్నారు.

కొత్తపేటలో ఘనంగా చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ

నేటి యువతకు చత్రపతి ఆదర్శం

నియోజకవర్గంలోని సాగునీటి సమస్యలు పరిష్కరిస్తా

రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరిలక్ష్మ ణ్ కుమార్

ఎండపల్లి ప్రభాతవార్త:

చత్రపతి శివాజీ వీర యోధుడని నేటితరం యువత చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని అనుకున్నా లక్ష్యాలను సాధించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని మంత్రి అడ్లూరి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్డూరి మాట్లాడుతూ చత్రపతి విగ్రహ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. చత్రపతి శివాజీ వీరోచిత పోరాటంతో మనం నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నామని మంత్రి అడ్లూరి అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలోనూ సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి కృషి చేస్తున్నట్టు మంత్రి వివరించారు. మేడారం రిజర్వాయర్ నుండి కొత్తపేట వరకు 11 గ్రామాలకు ఉపయోగపడే సాగునీటి



పనులు త్వరలోనే పూర్తి చేస్తానని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ముంజంపల్లి మారేడుపల్లి గ్రామాలకు సాగునీటిని అందించే 11ఎల్ కాలువ పనులు సైతం పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. పత్తిపాక రిజర్వాయర్, అక్కపల్లి ఎత్తిపోతల పథకంతో పాటు రోళ్ళ వాగు ప్రాజెక్టు పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సాగునీటిని అందించాలని ఇటీవల నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి,కలిసి విన్నవించినట్లు మంత్రి తెలిపారు. కొత్తపేట గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేందర్ రెడ్డి, రాంబాబు, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

మీ పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పించండి

ఇంటింటా టీచర్ల ప్రచారం

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల బృందం శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు అన్నాడి మోహన్ రెడ్డి, స్కూల్ అసిస్టెంట్ టీచర్లు జనమంచి శ్రీనివాస్, గందె మనోహర్, రికార్డ్ అసిస్టెంట్ చీటి నాగరాజు తదితరులు బుగ్గారం గ్రామంలో పిల్లలను సర్కార్ బడిలో చేర్పించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజా కూడలి ప్రదేశాల్లో ప్రముఖులకు, గ్రామ పెద్దలకు వారు కర పత్రాలు పంపిణీ చేశారు. ఇక్కడ ఉన్నది మీ బడి, ఆది మీ పిల్లల కోసమే.... దాని అభివృద్ధి, పిల్లలను చేర్చడం మీ బాధ్యత. వారిని చక్కదిద్ది మంచి విద్యా బోధన చేయడం వారిని సన్మార్గంలో నడిచేందుకు తగు ప్రత్యేక శిక్షణ అందించడం మా కర్తవ్యం అంటూ ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రచారం చేశారు. మీ పిల్లల ఉజ్వల భవిష్యత్ కై ఎలాంటి ఫీజులు, ఎలాంటి ఖర్చులు లేని సర్కార్ పాఠశాలలో చేర్పించాలని వారు కోరారు. ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రం ఇంటింటా పంపిణీ చేస్తూ గత పరీక్షల ఫలితాలలో పదవతరగతి పిల్లలు సాధించిన ఉత్తమ ఫలితాలను వారు నిదర్శనంగా వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్కార్ పాఠశాలలలో చదివే విద్యార్థినీ విద్యార్థులకు ప్రతి రోజూ శుచి రుచి కరమైన వంటకాలతో ఉదయం పూట అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తుందన్నారు. అనుభవజ్ఞులైన ఉన్నత విద్యార్హతలు, శిక్షణ కలిగిన ఉపాధ్యాయుల చే విద్యా బోధన, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, డిజిటల్ సాధనాల ద్వారా విద్యా బోధన, క్రీడలు, సాంస్కృతిక, కళా రంగాలలో, కరాటే లో ఉచిత శిక్షణ, ప్రతి నెల తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో సమావేశం, మెరుగైన ఫలితాల సాధన కోసం అందించే విద్యకై విశ్లేషణాత్మక నివేదిక, ఉచిత పాఠ్య, నోట్ పుస్తకాలు, రెండు జతల దుస్తులు, అర్హులైన వారికి ఉపకార వేతనాలు, తదితర ముఖ్యమైన విషయాలను వారు గ్రామ ప్రజలకు కండ్లకు కట్టినట్లు వివరించారు. పలువురు ప్రముఖులు, గ్రామస్తులు ప్రభుత్వ ఉపాధ్యాయుల ప్రచారాన్ని అభినందించారు. ప్రత్యేకంగా వారికి శుభాభి వందనాలు తెలియజేశారు.

విదేశాల్లోనూ తెలంగాణ ఆత్మీయత

మలేషియాలో కేటీఆర్‌తో సింగాపూర్ ఎన్నారైల ప్రత్యేక సమావేశం

ఆవిర్భావ వేడుకలకు అంతర్జాతీయ వేదిక

కొడిమ్యాల, ప్రభాతవార్త:

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మూడు రోజుల పర్యటన నిమిత్తం మలేషియాకు వచ్చిన కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్)ను సింగాపూర్ లో నివసిస్తున్న తెలంగాణ ఎన్నారైలు ప్రత్యేకంగా మలేషియాకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ వాసుల పాత్ర, పెట్టుబడుల అవకాశాలు, రాష్ట్ర భవిష్యత్ ప్రగతి వంటి అంశాలపై కేటీఆర్‌తో చర్చించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో గిదిళీ తెలంగాణ సొసైటీ సభ్యులు, తెలుగు సమాజ ప్రతినిధులు, సింగపూర్‌కు చెందిన తెలంగాణ ఎన్నారైలు పాల్గొన్నారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో పెద్ది చంద్రశేఖర్ రెడ్డి, రంజిత్ రావు, కోటి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బైరి రవి, భాస్కర్ గుప్తా, నల్ల భాస్కర్, రమణ చెట్ల, విక్రమ్ సల్ల, కృష్ణ చల్లా, విజయ్, జిత్తు, కిరణ్ ప్రసాద్, అనసూరి రవి తదితరులు ఉన్నారు. మొత్తం సుమారు 30 మంది తెలంగాణ ఎన్నారైలు ఈ సమావేశంలో పాల్గొని కేటీఆర్‌తో ఆత్మీయంగా ముచ్చటించారు. విదేశాల్లో నివసిస్తున్న తెలంగాణ వాసులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన ఈ సమావేశం, తెలంగాణ పట్ల ఎన్నారైల అనుబంధాన్ని మరోసారి చాటిచెప్పిన కార్యక్రమంగా నిలిచింది.



తల్లిని ఇంట్లోంచి గెంటేసిన కర్కశ కొడుకు, కోడలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



సారంగపూర్ మండలం పెంబెట్ల కొనాపూర్ గ్రామానికి చెందిన గడుప బక్కవ్వ(81)అనే వృద్ధురాలి ని తన కన్న కొడుకు లింగారెడ్డి, కోడలు లక్ష్మి ఇంట్లోంచి గెంటి వేయగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు.ఈ మేరకు ఆ వృద్ధ తల్లి సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సాయం తో ఆర్డీవో కు ఫిర్యాదు చేయగా తల్లి దండ్రుల పోషణ చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం అ వృద్ధ తల్లి సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో విలేకరులకు తన గోడు వినిపిస్తూ రోదించారు . తన కొడుకు లింగా రెడ్డి, కోడలు లక్ష్మి వికలాంగురాలి నైన నన్ను కొట్టి ఇంట్లోంచి గెంటి వేయగా బయటనే ఉండి అడుక్కొని తింటూ, బయటనే పడుకుంటూ పలు ఇబ్బందులు పడుతున్నానని, సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించగా, తన కొడుక్కి ఫోన్ చేసినా ఎత్తకపోతే , ఒక రోజు తన ఇంటి లో భోజన, వసతి కల్పించి,ఆర్డీ ఓ కు ఫిర్యాదు చేయించగా కేసు నమోదు చేశారని, తనను ఇంట్లోంచి కొట్టి గేంటేసిన కొడుకు, కోడలు పై తగు చర్యలు తీసుకొని, తన ఇంటిలో తనను ఉంచేలా,కొడుకు, కోడలు తన సంరక్షణ, పోషణ చూసుకునేలా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఎస్పీ,ఆర్డీ ఓ,లను కోరారు. వృద్ధురాలి వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,వృద్ధుల సంరక్షణ కాన్సిలియేషన్ అధికారి పి. సి. హన్మంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,వెల్ముల ప్రకాష్ రావు,ఎం. డి. యాకూబ్, బాలయ్య,గౌరి శెట్టి విశ్వనాథం,తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

నృసింహాలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి, ప్రభాతవార్త:



అధికమాసం జేష్ఠ బహుళ షష్ఠి పర్వదిన సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో దేవాలయంలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు.ఉదయం నుండి సాయంత్రం వరకు దేవాలయంలో భక్తుల రద్దు పెరిగింది.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పరామర్శ

ఎండపల్లి ప్రభాతవార్త:



ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామ కూడలి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన చర్లపల్లి కి చెందిన పత్తిపాక మునిలత కుటుంబ సభ్యులని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు , మాజీ సింగిల్ విండో చైర్మెన్ మద్దుల గోపాల్ రెడ్డి, మరియు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, మృతురాలి కుటుంబానికి వారి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గెళ్ల చంద్రశేఖర్, మండల జనరల్ సెక్రటరీ కంధికట్ల రాజేష్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు.సంగ రమేష్, పాక్స్ చైర్మన్ గూడా రాంరెడ్డి,గాజుల విజయ్. గెల్లు శ్రీను . చర్లపల్లి గ్రామ సర్పంచ్ పడిదం లావణ్య మొగిలి, బెడ్డల ప్రవీణ్ , జితేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ ఫలితాలల్లో వెల్ది విద్యార్థులు

నలుగురికి నాలుగేళ్ల పాటు రూ. 48 వేల స్కాలర్‌షిప్

విద్యార్థులను అభినందించిన ఎంఈఓ శ్రీనివాస్

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూరు మండలంలోని వెల్ది గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు కోల సన్విత్,(వెల్ది), రుద్రవరం లిస్సి (వెల్ది),జానత విష్మశ్రీ (వెల్ది),గద్దె దామిని (లక్ష్మీపూర్) విద్యార్థులు జాతీయస్థాయి నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్),2025 సంవత్సరం పరీక్ష ఫలితాలలో ప్రతిభను కనబరిచి స్కాలర్‌షిప్ కు ఎంపికయ్యారు. స్కాలర్‌షిప్ ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం రు. 12 వేలు, నాలుగు సంవత్సరాలకు రూ. 48 వేయిలచొప్పున స్కాలర్‌షిప్ అందించబడుతుందన్నారు. మండలంలో 9 మంది విద్యార్థులు ఎంపిక కాగా వెల్ది ప్రభుత్వ పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు మెరిట్ స్కాలర్‌షిప్ కు ఎంపికయ్యారని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి రాపేల్లి శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

మొగులు..!! గుబులు...!!

- కల్లాల్లోనే ధాన్యం..
- రైతుల కల్లల్లో జలం...
- చివరి ధాన్యానికి ఎంత కష్టం..?

ప్రభాతవార్త కోనరావుపేట:



కొనుగోలు కేంద్రాలలో పంటలకు కాపల దారులుగా మారిన రైతులు ఇప్పుడు గాలి వానల పరీక్షలను ఎదుర్కోవాల్సి వస్తుంది. రైతులుబిక్కుబిక్కు మంటూ వడ్ల కుప్పల వద్ద ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారు. వర్షానికి తడిసిన ధాన్యం ఎట్లా అమ్ముకోవాలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు త్వరగా గోనె సంచుల కొరత ట్రాన్స్పోర్ట్ కొరత తీర్చి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

కోనరావుపేట మండలం మున్సిపల్ కార్పొరేషన్ లో గత కొంతకాలంగా వినిపిస్తున్న అవినీతి ఆరోపణలు ఇప్పుడు అధికారిక విచారణ దశకు చేరుకున్నాయి. టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల్లో భారీ అక్రమాలు జరిగాయంటూ మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు చేసిన ఫిర్యాదు ఆధారంగా శనివారం రీజనల్ డైరెక్టర్ షాహిద్ మసూద్ విచారణ నిర్వహించారు.అయితే విచారణ ప్రారంభమైన తొలి రోజే కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆరోపణలకు సంబంధించిన పూర్తి రికార్డులు సమర్పించాలని ముందుగానే నోటీసులు అందుకున్నప్పటికీ, మున్సిపల్ అధికారులు తగిన పత్రాలను సమర్పించలేకపోయినట్లు సమాచారం. దీంతో విచారణను ఈ నెల 15వ తేదీ వరకు వాయిదా వేస్తూ అదనపు గడువు ఇచ్చారు.

■ కొనుగోలు త్వరగా పూర్తి చేయాలి

అబ్బసాని రాములు గౌడ్, రైతు కోనరావుపేట



కొనుగోలు కేంద్రంలో ధాన్యం పోసి నెల రోజులు దాటిన ఇప్పటివరకు కొనుగోలు చేయలేదని వాతావరణం మబ్బులు గామారింది వర్షం పడే అవకాశాలు వున్నాయి కొనుగోలు నిర్వాహకులకు చెప్పినపట్టించు కోవడములేదు గోనె సంచుల కొరత ఉందన్నారు గోన సంచులు వచ్చాక లారీలు కొరత అని చెప్పున్నారు ప్రభుత్వం రైతులకు నష్టం వాటిల్లకుండా చేయాలని ఒకవేళ కొనుగోలు కేంద్రంలో నష్టపోతే ప్రభుత్వమే నష్టపరిహారం ఇవ్వాలని కొనుగోలు వేగవంతం చేయాలనిఅధికారులను కోరారు.

■ వారం రోజుల్లో కొనుగోలు పూర్తి చేస్తాం

-తహసిల్దార్ వరలక్ష్మి

కోనరావుపేట మండలంలో ఇప్పటివరకు 80శాతం కొనుగోలు పూర్తయింది కొన్ని పెద్ద సెంటర్ లో హమాలీల కొరతతో కొనుగోలు వేగవంతం చేయలేకపోయాం యిప్పటి వరకు 4 సెంటర్లు పూర్తయ్యాయి గోనె సంచుల కొరత వుంది అవి కూడా గోడౌన్ లో నుండి తెప్పిస్తున్నాము త్వరలోనే మండలంలోని కొనుగోలు కేంద్రాలు అన్ని పూర్తి చేస్తామని రైతులు అధైర్య పడవద్దని కొనుగోలు వేగవంతం చేస్తామని అన్నారు

రామగుండం బల్దియాలో అవినీతి ఆరోపణలు

విచారణలో కీలక మలుపు

రికార్డులు లేక అధికారుల ఇబ్బంది

టీయూఎఫ్ఐడీసీ పనులపై రీజనల్ డైరెక్టర్ దృష్టి

గోదావరిఖని ,ప్రభాతవార్త:





❖టెండర్ల నుంచి బిల్లుల వరకు ఆరోపణల వెల్లువ

ఫిర్యాదులో పేర్కొన్న అంశాలు మున్సిపల్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. అత్యవసర పనుల టెండర్ల ప్రక్రియలో పోటీని అడ్డుకుని, ఎంపిక చేసిన కాంట్రాక్టర్లకే పనులు కట్టబెట్టారనే ఆరోపణలు ఉన్నాయి. ఇందుకోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపుల ద్వారా వ్యవహారాలు నడిపారంటూ ఫిర్యాదుదారులాలు ఆరోపించారు.టీయూఎఫ్ఐడీసీ నిధులతో నిర్మించిన రోడ్లు, సెంట్రల్ లైటింగ్, భూగర్భ డ్రైనేజీ, ప్రధాన నాలాల పనుల్లో నాణ్యతా ప్రమాణాలు విస్మరించబడ్డాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పనులు పూర్తిగా పరిశీలించకుండానే బిల్లులు చెల్లించారనే అంశం కూడా ఫిర్యాదులో ప్రస్తావించబడింది.

❖పెరిగిన ఖర్చులు... అనుమానాల తావు

పెట్రోలు, డీజిల్ వ్యయాలు అనూహ్యంగా పెరగడం, వాహనాల నిర్వహణ ఖర్చులు అధికమవడం, పండుగల సందర్భంగా చేపట్టిన ప్రత్యేక పనుల్లో భారీగా నిధుల దుర్వినియోగం జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. బ్లీచింగ్, సున్నం సరఫరా, నిర్వహణ పనుల బిల్లులపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఇదే కాకుండా ప్రైవేట్ బిల్డర్లకు నిబంధనలకు విరుద్ధంగా ఇంటి నంబర్లు కేటాయించడం ద్వారా లక్షల రూపాయల లావాదేవీలు జరిగాయని ఫిర్యాదుదారులాలు పేర్కొన్నారు.

❖18 నెలల వ్యవహారాలపై సమగ్ర దర్యాప్తు

గత 18 నెలలుగా జరిగిన అభివృద్ధి పనులన్నింటినీ సమగ్రంగా పరిశీలించాలని ఫిర్యాదుదారులాలు డిమాండ్ చేశారు. ఇప్పటికే సంబంధిత అంశాలపై విజిలెన్స్ కమిషన్, కలెక్టర్, సీడీఎంఏ అధికారులకు ఫిర్యాదులు అందజేసినట్లు తెలిపారు.విచారణ అనంతరం రీజనల్ డైరెక్టర్ మాట్లాడుతూ, అవసరమైన రికార్డులు అందిన తర్వాత పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని చెప్పారు. నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.రామగుండం కార్పొరేషన్‌లో జరుగుతున్న ఈ విచారణ ఇప్పుడు అధికారులు, కాంట్రాక్టర్లు, ప్రజాప్రతినిధుల దృష్టిని ఆకర్షిస్తోంది. విచారణ తుది నివేదికలో ఎలాంటి అంశాలు వెలుగులోకి వస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

వార్త విలేఖరి శేఖర్ కుటుంబానికి రూ. 12 లక్షలు అందజేత

▸ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా బాండ్ అందజేత

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి వార్త దినపత్రిక విలేకరిగా పనిచేసి ఇటీవల మరణించిన సంబోజి శేఖర్ కుటుంబానికి ఆప్తుల ద్వారా సేకరించిన మొత్తాన్ని డిపాజిట్ బాండ్ ద్వారా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శేఖర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ మేరకు విద్యా భారతి 1995 బ్యాచ్ మరి పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు 4,60,000 రూపాయలు,శారద స్కూల్ పూర్వ విద్యార్థులు 2,10, 000రూపాయలు,టి డబ్ల్యూ జె కరీంనగర్ యూనియన్ 31,000 రూపాయలు, వీణధారి పూర్వ విద్యార్థులు 40,000బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు 50,000కరీంనగర్ ట్రస్మా 1,00,000 కాంగ్రెస్ పార్టీ నాయకులు 3,16, 550రూపాయలు జమ అయ్యాయి. వీటినివిద్యార్థులు,స్నేహితులు,మిత్రులు సహా ఉద్యోగులు, పత్రికా సహా మిత్రులు, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకుల ద్వారా మొత్తం వసూలు చేసిన రూపాయలు 12,02,000కీర్తిశేషులు శేఖర్ కుటుంబానికి చేయూత ఇవ్వడానికి 11,50,000 రూపాయలు ఫిక్స్డ్ డిపాజిట్ చేయడం జరిగింది. కుటుంబ అవసరాల కొరకు 57వేల రూపాయలను శేఖర్ కుటుంబ సభ్యులకు ఈ మిగిలిన రూపాయలు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతులమీదుగా బాండ్ పేపర్ అందజేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కౌన్సిలర్లు కొట్టే నునీత అశోక్, ఓలుగోతుల సురేష్, పిట్టల వెంకటేష్, కౌన్సిలర్ల పోరం అధ్యక్షులు గుర్రం సుజిత్ రెడ్డి, ముద్దం రాజేశ్వరి తిరుపతి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి, మునిగాల సాయికృష్ణ, గుర్రం ఆనంద రెడ్డి, మహేషుని మల్లేశం, కొలపురి శ్రీకాంత్, నవీన్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

రావుల చెరువులో మట్టి తవ్వకాలు

●కల్వచర్ల ఇటుక బట్టీలకు తరలింపు

మంథని రూరల్ ప్రభాతవార్త:





మంథని పట్టణంలోని రావుల చెరువులో నిబంధనలకు విరుద్ధంగా జెసిబిలతో టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు. అర్ధరాత్రి అక్రమంగా మట్టిని కల్వచర్ల ప్రాంతంలోని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. మట్టి తరలింపు విషయం తెలిసిన సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం. జిల్లా అధికారుల నుండి కేవలం 25 ట్రిప్పులకు వ్యవసాయ పొలాలకు మట్టిని తరలించడానికి తీసుకున్న అనుమతితో నేరుగా కాల్వచర్ల ప్రాంతంలోని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. కేవలం 25 ట్రిప్పులకే అనుమతి ఉండగా వందలాది ట్రిప్పుల మట్టిని తరలిస్తున్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఉదయం నుండి సాయంత్రం లోపు మట్టి తవ్వకాలు జరపాల్సి ఉండగా రాత్రి నుండి తెల్లవారులు ఈ మట్టి తరలింపు ను యదేచ్ఛగా చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మట్టి తరలింపును నిలిపివేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి మండల విద్యాధికారి టి. సురేందర్ కుమార్

నూతనంగా 09 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతుల ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు ఆయాల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పెద్దపల్లి మండల విద్యాధికారి టి. సురేందర్ కుమార్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు 202627 విద్యా సంవత్సరానికి పెద్దపల్లి మండలంలో నూతనంగా 09 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పాఠశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన 10 నెలల గౌరవ వేతనంతో ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వివరించారు. ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ లేదా దానికి సమానమైన అర్హత, ఆయా పోస్టుకు కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. వయస్సు 18 నుండి 44 సంవత్సరాల మధ్య ఉండాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయో సడలింపు వర్తిస్తుందని తెలిపారు. అర్హతలు కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ధృవీకరణ పత్రాల ప్రతులతో జతచేసి ఆయా క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు 2026 జూన్ 9వ తేదీ సాయంత్రం వరకు సమర్పించాలని మండల విద్యాధికారి టి. సురేందర్ కుమార్ కోరారు.

తాత్కాలిక ప్రాతిపదికన మ్యాథ్స్ టీచర్ పోస్టు భర్తీ

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్

ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండలం దరియాపూర్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో తాత్కాలిక ప్రాతిపదికన మ్యాథ్స్ టీ పోస్టు భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మోడల్ స్కూల్‌లో పీజీటీ మ్యాథమెటిక్స్ పోస్టు అవర్లీ బేస్డ్ టీచర్ ఖాళీగా ఉందన్నారు. అర్హత గల అభ్యర్థులు ఎంఎస్సీ మ్యాథమెటిక్స్‌తోపాటు బీఈడీ పూర్తి చేసి ఉండాలని పేర్కొన్నారు. 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు బోధించే సామర్థం ఉన్నవారు తమ రెజ్యూమ్, సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులతో ఈ నెల 15లోగా దరఖాస్తు సమర్పించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 15, 16 తేదీల్లో డెమో ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9885354200 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

వరి కొయ్యలు కాల్చితే భారీ జరిమానా!

తప్పిన భారీ ముప్పు.. మంటలను ఆర్పిన సర్పంచ్, పాలకవర్గం..

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు మరోసారి తన బాధ్యతను చాటుకొని ఆదర్శంగా నిలిచారు. రైతులకు, ప్రజలకు ఏ కష్టమొచ్చినా తానున్నానంటూ భరోసానిచ్చే గ్రామ సర్పంచ్ గ్రామంలోని పొలాల్లో అజాగ్రత్తగా అంటుకున్న మంటలను తనే ముందుండి ఆర్పి పెద్ద ప్రమాదాన్ని తప్పించారు. వివరాల్లోకి వెళ్తేతుంగూరు గ్రామంలోని ప్రసిద్ధ గుట్ట రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే దారిలో కొందరు వ్యక్తులు తమ పొలాల్లోని వరి కొయ్యలకు మంటలు పెట్టి వదిలేశారు. ఎండ తీవ్రతకు ఆ మంటలు ఒక చోట నుండి మరొక చోటికి వేగంగా వ్యాప్తి చెందుతూ పక్కనే ఉన్న గుట్ట వైపు, ఇతర పొలాల వైపు విస్తరించసాగాయి. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావుకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే సర్పంచ్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా, తన మిత్ర బృందం మరియు గ్రామ పాలకవర్గంతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదకరంగా విస్తరిస్తున్న మంటలను చూసి వెనకడుగు వేయకుండా, అందరినీ సమన్వయం చేసుకుంటూ తనే స్వయంగా ముందుండి మంటలను అదుపు చేసేందుకు శ్రమించారు. ఎట్టకేలకు తీవ్ర ప్రయత్నాల తర్వాత మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చి, సమీపంలోని పంట పొలాలకు, వనరులకు పెద్ద నష్టం వాటిల్లకుండా కాపాడారు సర్పంచ్ చూపిన ఈ చొరవను, సమయోచిత బుద్ధిని గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజగోపాల్ రావు మాట్లాడుతూ వరి కొయ్యలను తగలబెట్టవద్దని ప్రభుత్వ అధికారులు, వ్యవసాయ శాఖ, గ్రామ పాలకవర్గం ఎంతగా అవగాహన కల్పిస్తున్నా కొందరు రైతులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యల వల్ల భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఇకపై ఎవరైనా వరి కొయ్యలకు నిప్పు పెడితే గ్రామపంచాయతీ తరఫున భారీ జరిమానాలు విధించడంతో పాటు చట్టపరమైన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల భూమిలో పంటకు బలాన్నిచ్చే మిత్రకీటకాలు, సూక్ష్మజీవులు నశించి భూసారం పూర్తిగా తగ్గిపోతుందని, భవిష్యత్తులో పంటలు పండక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

యోగా పోటీల్లో బ్రాంజ్ మెడల్ సాధించిన మహిళా కానిస్టేబుల్

పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సిపి ఘన సత్కారం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు పెద్దపల్లి జోన్‌కు చెందిన మహిళా కానిస్టేబుల్ శ్రీలత 3వ ఆలిండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో యోగా విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించడం పట్ల శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లోని సిపి ఛాంబర్‌లో ఆమెకు సిపి శాలువా కప్పి సన్మానించి, అభినందనలు తెలిపారు. ఇటీవల హర్యానా రాష్ట్రంలోని కర్నాల్‌లో మే 23, 2026న నిర్వహించిన 3వ ఆలిండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో 35 నుంచి 45 సంవత్సరాల వయో విభాగంలో జరిగిన యోగా పోటీల్లో శ్రీలత ప్రతిభ కనబర్చి బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆమెకు అభినందనలు తెలియజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి శాఖకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, కమాన్‌పూర్ ఎసఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

భూ నిర్వాసితుల భూముల రిజిస్ట్రేషన్ సింగరేణి నిలిపియడం హేమమైన చర్య

బిజెపి జిల్లా నాయకుడు మొలుమూరి శ్రీనివాస్

రామగిరి ప్రభాతవార్త:

భూ నిర్వాసితుల భూముల రిజిస్ట్రేషన్లు సింగరేణి యాజమాన్యంనిలిపివేయడం హేమమైన చర్య అనిభూనిర్వాసితుల పట్ల సింగరేణి యాజమాన్యం అనుసరిస్తున్న వైఖరి నిజాం పాలనను తలపించే విధంగా ఉందని బీజేపీ జిల్లా నాయకులు మొలుమూరి శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. శనివారం రామగిరి మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూభూనిర్వాసితులు తమ వ్యక్తిగత అవసరాల కోసం, ముఖ్యంగా కూతురు వివాహం, కుటుంబ అత్యవసర ఖర్చులు, తల్లిదండ్రుల ఆరోగ్య చికిత్సల కోసం తమ ప్లాట్లు లేదా ఆస్తులను విక్రయించుకోవాలనుకుంటే, రిజిస్ట్రేషన్లు నిలిపివేయడం అత్యంత దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.“కలెక్టర్ ఆదేశాలున్నాయని చెప్పి రిజిస్ట్రేషన్ ప్రక్రియను అడ్డుకోవడం అధికారుల నిరంకుశ వైఖరికి నిదర్శనమని ప్రజల ఆస్తులపై హక్కులను కాలరాస్తూ, భూనిర్వాసితులను ఇబ్బందులకు గురిచేయడం సరి కాదన్నారు.సింగరేణి అధికారులు ఆడుతున్న ఈ నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.ఒక సర్వే నంబర్‌లో 50 ఎకరాల భూమి ఉండి, సింగరేణికి కేవలం 20 ఎకరాలు మాత్రమే అవసరమైనప్పటికీ, మొత్తం సర్వే నంబర్‌లో ఉన్న భూములన్నింటిపై రిజిస్ట్రేషన్లు నిలిపివేయడం అన్యాయమని ఆయన అన్నారు. అవసరమైన భూమిని మాత్రమే స్వాధీనం చేసుకోవాల్సిన చోట, సంబంధం లేని భూముల యజమానుల హక్కులను కూడా హరించడం సమంజసం కాదన్నారు.అంతేకాకుండా, రామగిరి మండలంలోని సింగరేణి ప్రభావిత గ్రామాల్లో 10 నుండి 15 సంవత్సరాల క్రితం భూనిర్వాసితులకు పునరావాసంలో భాగంగా కేటాయించిన భూములు, ప్లాట్లు మరియు ఆస్తుల రిజిస్ట్రేషన్లను కూడా ప్రస్తుతం అడ్డుకోవడం మరింత అన్యాయమని ఆయన పేర్కొన్నారు. గతంలో అన్ని ప్రభుత్వ అనుమతులతో కేటాయించిన ఆస్తులపై నేడు ఆంక్షలు విధించడం వల్ల భూనిర్వాసిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు.భూనిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించి, పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లకు అనుమతులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

గ్రామాల్లో ఘనంగా ప్రగతి ప్రణాళిక సభలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ గ్రామసభలు శనివారం నిర్వహించారు. మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాలే ధ్యేయంగా జరిగిన ఈ సభలకు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్‌డీఓ) ఎం.గీత, ఎంపీడీవో తూర్పాటి సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ మాట్లాడుతూ.... ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామసభల అనంతరం పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో డీఆర్‌డీఓ అత్యవసర సమీక్ష నిర్వహించారు. పారిశుధ్యం, హరితహారం, ఉపాధి హామీ పనుల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రగతి ప్రణాళికను నిర్దేశిత గడువులోగా వంద శాతం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

లయన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్‌లో మేకల మారుతి యాదవ్‌కు చోటు

క్లబ్ సభ్యులందరి సేవా సమిష్టి కృషికి లభించిన గౌరవం

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ అధ్యక్షులు లయన్ మేకల మారుతి యాదవ్ కు లైన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్ లో చోటు లభించింది. ఈ సందర్భంగా మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ జిల్లా క్యాబినెట్‌లో నాకు అవకాశం రావడం వ్యక్తిగత గుర్తింపు మాత్రమే కాదు, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సభ్యులందరి సేవా తపనకు, సమిష్టి కృషికి లభించిన గౌరవంగా భావిస్తున్నాననీ సమాజ సేవే లక్ష్యంగా మరింత అంకితభావంతో పనిచేస్తున్నామని తెలిపారు.లయన్స్ క్లబ్ 320బి జిల్లా (ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్ జిల్లాలు) పరిధిలోని 94 లయన్స్ క్లబ్‌లకు 202627 సంవత్సరానికి జిల్లా గవర్నర్‌గా లయన్ మోర బద్రేశం, మొదటి ఉప గవర్నర్‌గా లయన్ గుటుక చంద్రప్రకాశ్, రెండవ ఉప గవర్నర్‌గా లయన్ ఉదరి చంద్రమోహన్ ఎన్నికయ్యారు. వీరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా క్యాబినెట్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ చేపడుతున్న సేవా కార్యక్రమాలను గుర్తించి, క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్‌ను జిల్లా క్యాబినెట్ కి ఎంపిక చేశారు.జిల్లా క్యాబినెట్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఈ నెల 7వ తేదీన కరీంనగర్‌లోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో ఘనంగానిర్వహించనున్నారుఈ సందర్భంగా తనను జిల్లా క్యాబినెట్‌కు ఎంపిక చేసిన జిల్లా గవర్నర్ మోర బద్రేశం, ఉప గవర్నర్లు గుటుక చంద్రప్రకాశ్, ఉదరి చంద్రమోహన్‌లకు, అలాగే సహకరించిన రీజినల్ చైర్మన్ శశాంక్, జోనల్ చైర్మన్ వెంకటేశ్వర్లు కు మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సభ్యులందరికీ మేకల మారుతి యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా క్యాబినెట్‌లో స్థానం దక్కిన మేకల మారుతి యాదవ్‌కు క్లబ్ సభ్యులు, లయన్స్ నాయకులు మరియు శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం అధైర్య పడొద్దు

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం చందనపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకుడు, కార్యకర్త పొన్నం సారయ్య మరియు కామ అభిరామ్ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాలను రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి మృతి పట్ల ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు బాధిత కుటుంబ సభ్యులతో ఫోన్ ద్వారా మాట్లాడి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి తోట చంద్రయ్య, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్, డీసీసీ కార్యదర్శి బుద్దార్థి బుచ్చయ్య పటేల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఎలువాక ఓదెలు, ముస్త్యాల గ్రామ మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు, యూత్ నాయకుడు సాయి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు

ఎస్ఐఆర్ పై అవగాహన సదస్సు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: బాల్కొండ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఎస్ఐఆర్ పై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ,ఉమ్మడి నిజామాబాద్ ఇంచార్జ్ వి.జి. గౌడ్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి,బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు.సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇంచార్జ్ దావ వసంత సురేష్,జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షెండే,నిజామాబాద్ బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ జీవన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి, ఎల్లారెడ్డి పేట మాజీ ఎమ్మెల్యే సురేందర్,బిసి నాయకుడు రాజారాం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే,మండల బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్లు,సమన్వయ బాధ్యులు,బూత్ కమిటీ ఏజెంట్లు,పార్టీ కార్యకర్తలు,నాయకులు మాజీ, తాజా ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.